సాక్షి
శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు

గురువారం ၊ 16 ၊ ఫిబ్రవరి ၊ 2023



పాపం చెంచయ్య

పక్షవాతంతో పెద్దాస్పత్రిలో చేరిన ఓ వృద్ధుడిని ఆస్పత్రి వైద్యులు నిర్దాక్షిణ్యంగా ఫుట్‌పాత్‌పై వదిలేశారు. అతనికి సహాయకారి లేరనే ఉద్దేశంతో డిశ్చార్జి చేశారు. -IIలో



బంగారం ధరలు

24 క్యారెట్లు (10 గ్రా)	రూ.58.220
22 క్యారెట్లు ఆర్నమెంట్ (1 గ్రా)	రూ.5.200
3 శాతం జీఎస్టీతో	రూ.5.356
నవర (8 గ్రా)	రూ.42.848

వాతావరణం

గరిష్టం/కనిష్టం
33.6 /23.0

జిల్లా వ్యాప్తంగా గురువారం వాతావరణం పొడిగా ఉంటుంది. వేసవిని తలపించే రీతిలో పగటి ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరుగుతున్నాయి. గాలిలో తేమ 58 శాతం ఉంది.

న్యూస్‌రీల్

ఓటర్ల జాబితాలు సిద్ధం చేయండి

- జెడ్పీ సీఈఓ చిరంజీవి



మాట్లాడుతున్న జెడ్పీ సీఈఓ బి చిరంజీవి

నెల్లూరు (పొగతోట): జిల్లాలో ఖాళీగా ఉన్న జెడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వార్డు సభ్యుల ఎన్నికలకు సంబంధించి గ్రామ పంచాయతీల వారీగా ఓటర్ల జాబితాలు సిద్ధం చేయాలని జిల్లా పరిషత్ సీఈఓ, ఇన్‌చార్జి డీపీఓ బి.చిరంజీవి అధికారులను ఆదేశించారు. బుధవారం జెడ్పీ సమావేశ మందిరంలో గ్రామ పంచాయతీల ఓటర్ల జాబితాలపై మండల అధికారులతో నిర్వహించిన సమావేశంలో సీఈఓ మాట్లాడారు జిల్లాలో ఒక జెడ్పీటీసీ, 7 ఎంపీటీసీలు, రెండు సర్పంచ్, 100కుపైగా వార్డులు ఖాళీగా ఉన్నాయన్నారు. ఖాళీగా ఉన్న పదవులకు త్వరలో ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉందన్నారు. గత నెల 5వ తేదీన జిల్లా ఓటర్ల జాబితాను విడుదల చేశామన్నారు. వాటి ఆధారంగా గ్రామ పంచాయతీ, పోలింగ్ బూత్‌ల వారీగా ఓటర్ల జాబితాలను సిద్ధం చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి ఈ నెల 27వ తేదీన ఓటర్ల జాబితాలను ప్రచురించాలన్నారు. ఇంటి డోర్ నంబర్లు ఆ కుటుంబంలో ఉన్న సభ్యులందరు సమీపంలోని పోలింగ్ బూత్‌లో ఓటర్లుగా ఉండాలన్నారు. సిద్ధం చేసిన ఓటర్ల జాబితాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో ట్రెయినీ డీపీఓ సౌజన్య, మండల అధికారులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలుకు విస్తృత ఏర్పాట్లు

- దళారుల మాటలకు మోసపోవద్దు
- పౌరసరఫరాల సంస్థ డీఎం వెంకటేశ్వర్లు



నెల్లూరు(అర్బన్): వరి కోతలు ప్రారంభం అవుతుండడంతో రైతుల వద్ద నుంచి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు కొనుగోలుకు జిల్లాలో విస్తృతమైన ఏర్పాట్లు చేశామని పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ టి.వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం ఆయన తన చాంబర్‌లో విలేకరులతో మాట్లాడుతూ 8,39,948 టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుందని జిల్లా వ్యవసాయశాఖ అంచనా వేసిందన్నారు. ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు 225 రైతుభరోసా కేంద్రాల ద్వారా 124 ధాన్యం సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. గ్రేడ్–ఏ రకానికి క్వింటాల్‌కు రూ. 2,060, సాధారణ రకానికి రూ.2,040 మద్దతు ధరగా ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. రైతులు ముందుగా తమ పంట వివరాలను సమీప ఆర్బీకేల్లో నమోదు చేసుకోవాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా ధాన్యం ఆరబెట్టుకోవాలన్నారు. ఒకవేళ రైతులే గోనె సంచులు, హమాలీలు, రవాణా ఏర్పాట్లు చేసుకుంటే అందుకు సంబంధించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం ధాన్యం సొమ్ముతో సహా 21 రోజుల్లో నగదును రైతు ఖాతాలో నేరుగా జమ చేస్తామన్నారు. రైతులందరూ ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. ఇందుకు సంబంధించి రైతు సంఘాల పెద్దలు మిల్లర్లతో ఉమ్మడి సమావేశాన్ని నిర్వహించి రైతులకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకుంటామన్నారు. రైతులు దళారుల మాటలకు మోసపోవద్దన్నారు. ఆర్బీకేల ద్వారా ధాన్యాన్ని అమ్ముకుని మద్దతు ధర పొందాలన్నారు.

పొదుపు ఆసరాతో సంఘ సభ్యుల పురోభివృద్ధి భేష్

- డీఆర్‌డీఏ పీడీ కేవీ సాంబశివారెడ్డి

కొడవలూరు: పొదుపు ఆసరాతో సంఘ సభ్యులు ఆర్థికంగా పురోభివృద్ధి సాధించి జీవన ప్రమాణాలను మెరుగు పరుచుకోవడం భేషుగ్గా ఉందని డీఆర్‌డీఏ పీడీ కేవీ సాంబశివారెడ్డి అన్నారు. మండలంలోని గౌతమ్‌నగర్‌లో ప్రగతి గ్రూపు సభ్యులతో బుధవారం ఆయన ముఖాముఖి నిర్వహించి గ్రూపు స్థితిగతులపై చర్చించారు. పొదుపు ఆధారంగా రూ.20 లక్షల రుణం పొంది గ్రూపులోని పది మంది సభ్యులు ఒక్కొక్కరు రూ.2 లక్షల వంతున తీసుకొన్నట్లు చెప్పారు. ఆ మొత్తంతో కిరాణా, పాడి, టైలరింగ్, ఉద్యాన పంటలు, పొట్టేళ్ల పెంపకం తదితర జీవనోపాధులు చేసుకొంటున్నట్లు వివరించారు. పొదుపు ద్వారా వచ్చే ఆదాయంతో జీవన ప్రమాణాలు మెరుగు పరుచుకున్నట్లు వివరించారు. అనంతరం పీడీ మాట్లాడుతూ పొదుపు సభ్యులు కుటుంబ ఆర్థిక పరిస్థితిని మెరుగు పరుచుకోవాలన్నారు. ప్రతి మహిళా పొదుపులో ఉండేలా సంఘాల సభ్యులు ప్రోత్సహించాలని చెప్పారు. పొదుపు సభ్యులకు ప్రభుత్వం ద్వారా వస్తున్న వివిధ పథకాలు, రుణాలపై అవగాహన కల్పించడం ద్వారా ప్రతి ఒక్కరిని పొదుపులో సభ్యులుగా చేయాలని సూచించారు. తద్వారా ప్రతి పేద కుటుంబం జీవనోపాధి మెరుగు పరుచుకోవచ్చని వివరించారు. కార్యక్రమంలో ఏపీఎం ఎస్.రుక్మిణి, సీసీలు ఉదయ్‌కుమార్, మమత, వీఓఏ ప్రమీల పాల్గొన్నారు.



పట్టుబడితే..అంతే

జిల్లాలో వేలాది వాహనాలు నిర్దిష్ట సమయానికి ట్యాక్స్‌లు చెల్లించకుండా దొడ్డిదారిలో తిరుగుతున్నాయి. ఇటువంటి వాహనాలపై జిల్లా రవాణా శాఖ ప్రత్యేక దృష్టి సారించింది. వాటి జాబితాను సిద్ధం చేసింది. వాహన చిరునామాల ఆధారంగా నిఘా పెట్టింది. ఈ వాహనాలు రోడ్డుపై తిరిగితే పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసింది. దొరికితే సీజ్ చేయడంతో పాటు భారీగా జరిమానాలు విధించడం, కోర్టుకు పెట్టడానికి ప్రణాళికలను రూపొందించారు. వాహనదారులకు చివరి అవకాశంగా మార్చి ఆఖరి వరకు గడువు విధించారు. ఇందులో కాలం తీరిన, ప్రమాదాల్లో స్క్రాప్‌గా మారిన వాహనాలు ఉంటే వాటి వివరాలతో సంబంధిత యజమానులు లిఖిత పూర్వకంగా రవాణాశాఖ కార్యాలయంలో అందజేయాల్సి ఉంది.

- ట్యాక్స్‌లు చెల్లించని వాహనాలపై నిఘా
- జిల్లాలో పన్ను చెల్లించని 18,117 వాహనాల గుర్తింపు
- వాటి యజమానులకు నోటీసులు
- మార్చి 31వ తేదీ వరకు గడువు ఇచ్చిన రవాణాశాఖ
- జిల్లా వ్యాప్తంగా 9 బృందాల ఏర్పాటు
- పట్టుబడితే సీజ్, 200 శాతం జరిమానా

నెల్లూరు (టౌన్): ట్యాక్స్‌లు కట్టకపోతే ఏమవుతోందనే ధీమాతో జిల్లాలో కొందరు వివిధ రకాల వాహనాల యజమానులు పలు రకాల పన్నులు చెల్లించకుండా దర్జాగా రోడ్లపై తిరుగుతున్నారు. వాహనాన్ని బట్టి మూడు నెలలు, ఆరు నెలలు, వార్షికంగా ట్యాక్స్‌లు చెల్లించాల్సి ఉంటుంది. అయితే ఇటీవల కాలంలో త్రైమాసిక పన్ను ఎగవేతదారుల సంఖ్య భారీగా పెరిగింది. ఈ విషయాన్ని గుర్తించిన రాష్ట్ర రవాణాశాఖ అధికారులు వాహనాల పన్ను చెల్లింపులపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని ఆదేశించారు. దీంతో జిల్లా రవాణా శాఖ అధికారులు పన్ను పెండింగ్ ఉన్న వాహనాల జాబితాలు సిద్ధం చేసి నోటీసులు జారీ చేస్తున్నారు. పెండింగ్ బకాయిలు చెల్లించకుండా దొరక్కుండా దొడ్డిదారిన తిరుగుతున్న వాహన యజమానులకు మార్చి ఆఖరి వరకు గడువు ఇచ్చింది. ఇప్పటికే స్పెషల్ డ్రైవ్ చేపట్టిన రవాణాశాఖ అధికారులు గత నెల నుంచి ఇప్పటి వరకు పెండింగ్ వాహనాల నుంచి రూ.60 లక్షలకు పైగా ట్యాక్స్‌లు వసూలు చేసినట్లు అధికారులు చెబుతున్నారు.

వాహనదారులకు నోటీసులు, మెసేజ్‌లు

జిల్లా వ్యాప్తంగా పన్ను చెల్లించని వివిధ రకాల వాహనాలు 18,117 ఉన్నట్లు రవాణా అధికారులు లెక్కలు తేల్చారు. త్రైమాసిక పన్ను పెండింగ్ ఉన్న వాహనాల యజమానులకు రవాణాశాఖ సెల్‌ఫోన్ల ద్వారా మెసేజ్, ఇళ్లకు నోటీసులు పంపిస్తోంది. మార్చి 31వ తేదీలోపు వాహనాలకు సంబంధించి త్రైమాసిక పన్ను పెండింగ్ బకాయిలను పూర్తిగా చెల్లించాలని నోటీసుల్లో పేర్కొంది. ఒక వేళ వాహనం ప్రమాదంతో స్క్రాప్‌గా మారి ఉన్నా.. కాలం తీరిన వాహనాలను స్క్రాప్‌గా మార్చేసి ఉన్నట్లు అయితే వాహనాలకు సంబంధించిన వివరాలను వాహన యజమానులు సమీపంలోని రవాణా కార్యాలయాల్లో వాహనం ఆర్సీ, పర్మిట్ తదితర వాటిని పేపరు రూపంలో అధికారులకు అందజేయాలంటున్నారు. స్క్రాప్‌గా పరిగణించిన వాహనాలకు సంబంధించి ఆ వాహనం ఎక్కడా తిరగడం లేదని ఆ గ్రామ, వార్డు వీఆర్వోతో ధ్రువీకరించాల్సి ఉంటుందని చెబుతున్నారు. ఈ వివరాలను గడువులోపు ఇవ్వాలని, లేకుంటే ఆ తర్వాత స్క్రాప్ వాహనాలకు సైతం ట్యాక్స్‌లు చెల్లించాల్సి ఉంటుందని హెచ్చరిస్తున్నారు.

జిల్లాలో 9 బృందాల ఏర్పాటు

పన్ను పెండింగ్ వసూళ్లకు జిల్లా రవాణాశాఖ ప్రత్యేక బృందాలను నియమించింది. జిల్లా వ్యాప్తంగా 9 బృందాలను ఏర్పాటు చేశారు. ప్రతి 4 మండలాలకు ఒక ఏఎంవీఐ లేదా ఎంవీఐకి పన్ను ఎగ్గొట్టిన వాహనాలను గుర్తించేందుకు బాధ్యతలు అప్పగించారు. నెల్లూరు, కావలి ఆర్టీఓలు మురళీ మోహన్, సుధాకర్‌రెడ్డి తనిఖీ బృందాలను పర్యవేక్షిస్తూ సూచనలు, సలహాలను ఇస్తున్నారు. బృందాలుగా ఏర్పడిన ఈ అధికారులు జిల్లా వ్యాప్తంగా విస్తృత తనిఖీలు చేపడుతున్నారు. పన్ను చెల్లించని వాహనం రహదారిపై కనబడితే వెంటనే ఆ వాహనాన్ని సీజ్ చేసి సమీపంలోని రవాణా కార్యాలయం లేదా పోలీసుస్టేషన్‌కు తరలిస్తున్నారు.

పన్ను చెల్లించని వాహనాలివే..

త్రైమాసిక పన్ను చెల్లించని వివిధ రకాల వాహనాలు జిల్లాలో ఉన్నట్లు రవాణా అధికారులు గుర్తించారు. ఫైర్ టెండర్స్–10, కమర్షియల్ ట్రాక్టర్స్– 5,758, ట్రీ ట్రిమ్మింగ్ వెహికల్స్–20, పవర్ టిల్లర్స్–45, ప్రైవేట్ సర్వీసు వాహనాలు–54, లైబ్రరీ వ్యాను–1, అంబులెన్స్–131, టూరిస్ట్ వాహనాలు–5, సెల్ఫ్ ప్రొపెల్లడ్ హార్‌వెస్టర్–2, రికవరీ వాహనాలు–4, 3 చక్రాల గూడ్స్ వాహనాలు–1, హార్‌సెస్–1, ట్రైలర్ అటాచ్ టు గూడ్స్ వాహనాలు–1, కంపర్స్ వాహనాలు–1, ట్రైలర్ అటాచ్ టు అదర్ వాహనాలు–2, రిగ్ మౌంటెడ్–51, యానిమల్ అంబులెన్స్–1, చాసీస్ నాన్ ట్రాన్స్‌పోర్ట్–2, డంపర్–2, స్టేజీ క్యారేజీస్–659, మ్యాక్సీ క్యాబ్‌లు–652, ఆర్టిక్యులేటెడ్ వాహనాలు–145, ఎక్స్‌కవేటర్–3, ట్రాక్టర్ డ్రైవెన్ కంబైన్డ్ హార్‌వెస్టర్–46, ట్రైలర్ టు క్యారీ పర్సనల్ ఎఫర్ట్స్–2, కాంట్రాక్ట్ క్యారేజీస్–103, విద్యాసంస్థల బస్సులు–663, మొబైల్ క్లినిక్–22, ఒమిని బస్సులు–38, గూడ్స్ క్యారేజీస్ (ఎంజీవీ)–702, గూడ్స్ క్యారేజీస్ (హెచ్‌జీవీ)– 4,770, గూడ్స్ క్యారేజీస్ (ఎల్‌జీవీ)– 4,219 వాహనాలు ఉన్నాయి.

త్రైమాసిక పన్నులెంతంటే..

కమర్షియల్ ట్రాక్టర్‌కు రూ.760, లైట్ గూడ్స్ వెహికల్ రూ.1,050, మీడియం గూడ్స్ వెహికల్– రూ.5 వేలు, హెవీగూడ్స్ వెహికల్, ఆర్టిక్యులేటెడ్ వాహనాలు రూ.10 వేలు, ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు రూ.40 వేలు, అంబులెన్స్‌లు రూ.830, స్టేజీ క్యారేజీస్ సీటుకు రూ.400 నుంచి రూ.700 వరకు, కాంట్రాక్ట్ క్యారేజీ (ఇంటర్ స్టేట్ పర్మిట్ సీటుకు రూ.3,750, రెండు జిల్లాలకు కలిపి పర్మిట్‌కు సీటుకు రూ.1,250, ఒక జిల్లాకు రూ.1,000, మ్యాక్సీ క్యాబ్ సీటుకు రూ.630

తనిఖీల్లో దొరికితే సీజ్



పన్ను పెండింగ్ ఉన్న వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న రవాణా అధికారులు

పన్ను పెండింగ్‌లో ఉన్న వాహనాలు గడువులోపు చెల్లించకుంటే రవాణా అధికారులు కొరడా ఝుళిపించనున్నారు. అధికారుల తనిఖీల్లో పట్టుబడితే రెట్టింపు పన్ను చెల్లించాల్సి ఉంటుంది. బకాయిలను స్వచ్ఛందంగా కడితే వాహన పన్నుతో పాటు 50 శాతం పెనాల్టీతో కలిపి చెల్లించాల్సి ఉంటుంది. అదే అధికారుల తనిఖీల్లో పట్టుబడితే పన్నుకు 200 శాతం పెనాల్టీతో వసూలు చేయనున్నారు. దీంతో పాటు ఆ వాహనాన్ని సీజ్ చేసి కోర్టులో ప్రాసిక్యూషన్‌కు పెట్టనున్నారు. ఎక్కువగా ట్రాక్టర్లకు సంబంధించి ట్రైలర్‌ను ఇతరులను కొనుగోలు చేసి వాటిని తేన పేరు మీద మార్చుకోని ఘటనలు ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. ఇలాంటివి బకాయిలు చూపిస్తున్నట్లు చెబుతున్నారు. రాయితీల మీద వాహనాలను కొనుగోలు చేసిన యజమానులు కూడా ఇప్పటి వరకు ఒక పైసా పన్ను చెల్లించలేదంటున్నారు. వీరంతా గడువులోపు పన్ను చెల్లించాలని అధికారులు పేర్కొంటున్నారు.

గడువులోగా చెల్లించాలి

వాహనాలకు సంబంధించి పెండింగ్ ఉన్న పన్నును గడువులోగా ప్రతి వాహనదారుడు చెల్లించాలి. తనిఖీల్లో పట్టుబడితే రెండు రెట్లు పెనాల్టీ ఉంటుంది. రహదారులపై తిప్పని, స్క్రాప్‌గా పరిగణించిన వాహనాల వివరాలను వచ్చే నెల 31వ తేదీలోపు సమీపంలోని రవాణా కార్యాలయాల్లో అందజేయాలి. వాటిని స్క్రాప్ కింద పరిగణించి పెండింగ్ ఉన్న జాబితా నుంచి ఆ వాహనాలను తొలిగిస్తాం. ప్రతి వాహనదారుడు సహకరించాలి.

– సుధాకర్‌రెడ్డి, ఇన్‌చార్జి డీటీసీ

ఎస్‌ఐ ప్రిలిమినరీ పరీక్షలకు సన్నద్ధం

- జిల్లాలో 16 కేంద్రాల్లో పరీక్షలు
- 7,835 మంది అభ్యర్థులు హాజరయ్యే అవకాశం

నెల్లూరు (క్రైమ్): ఎస్‌ఐ ప్రిలిమినరీ రాత పరీక్ష ఈ నెల 19వ తేదీ ఆదివారం జరగనుంది. పరీక్షను పకడ్బందీగా నిర్వహించేందుకు పోలీసు అధికారులు పక్కాగా చర్యలు చేపడుతున్నారు. ఎస్పీ సీహెచ్ విజయారావు పర్యవేక్షణలో అధికారులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. నెల్లూరు నగర, రూరల్ పరిధిలోని 16 కేంద్రాల్లో జిల్లా వ్యాప్తంగా 7,835 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు రెండు విడతల్లో పరీక్ష జరగనుంది. అభ్యర్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్ష రాసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నారు.

పరీక్ష కేంద్రాలివే

నెల్లూరు నగరంలో 8, రూరల్‌లో 8 పరీక్ష కేంద్రాల్లో ఏర్పాటు చేశారు. నెల్లూరు నగరంలోని నారాయణ ఇంజినీరింగ్ కళాశాల, వైఎంసీఏ మైదానంలోని వీఆర్‌ఐపీఎస్, మాగుంట లేఅవుట్‌లోని ఎస్ఆర్‌కే పాఠశాల, రామలింగాపురంలోని జగన్స్ డిగ్రీ కళాశాల, సంతపేటలోని మోడ్రన్ హైస్కూల్ (గుంటబడి), స్టోన్‌హౌస్‌పేటలోని కేఏసీ కళాశాల, డీకే డబ్ల్యూ జూనియర్, డిగ్రీ కళాశాలల్లో సెంటర్లు ఏర్పాటు చేశారు. నెల్లూరు రూరల్ పరిధిలో కోవూరు గంగవరంలోని గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాల, రాజుపాళెంలోని శ్రీవెంకటేశ్వర ఇంజినీరింగ్ కళాశాల, చింతారెడ్డిపాళెంలోని అల్‌హుదా పాలిటెక్నిక్ కళాశాల, ధనలక్ష్మీపురంలోని శ్రీచైతన్య జూనియర్ కళాశాల, కలివెలపాళెంలోని రెయిన్‌బో పాఠశాల, పిడతాపోలూరులోని ఎస్ఆర్ జూనియర్ కళాశాల, కాకుటూరులో విక్రమసింహపురి యూనివర్సిటీ, వెంకటాచలంలోని క్యాబా ఇంజినీరింగ్ కళాశాలల్లో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. అభ్యర్థులను పరీక్ష సమయానికి గంట ముందుగా పరీక్ష కేంద్రాల్లోకి అనుమతిస్తారు. నిర్ణీత సమయం తర్వాత నిమిషం ఆలస్యమైనా లోనికి అనుమతించరు.

డిగ్రీ పరీక్షల్లో ఐదుగురి డిబార్

వెంకటాచలం: వీఎస్‌యూ పరిధిలోని అనుబంధ కళాశాలల్లో బుధవారం నిర్వహించిన డిగ్రీ మొదటి సెమిస్టర్ పరీక్షల్లో ఐదుగురు విద్యార్థులు డిబార్ అయినట్లు వీఎస్‌యూ పరీక్షల నిర్వహణాధికారి డాక్టర్ ఆర్.ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం 9,238 మంది విద్యార్థులకు 8,339 మంది హాజరు కాగా 899 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. నెల్లూరు నగరంలోని జగన్స్ డిగ్రీ కళాశాలలో ముగ్గురు, డీకే ప్రభుత్వ డిగ్రీ కళాశాల, చంద్రారెడ్డి డిగ్రీ కళాశాలలో ఒక్కో విద్యార్థి డిబార్ అయినట్లు తెలిపారు.

పొంగుతున్న జలకళ

జిల్లాలో మెట్ట భూముల్లో బోర్లలో జలకళ పొంగుతోంది. మెట్ట భూముల్లో సిరులు పండేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. చిన్న, సన్నకారు రైతుల పాలిట వరంగా మారింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజాసంకల్పయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు మెట్ట పొలాల్లో బోర్ల నిర్మాణానికి బీజం పడింది. చిన్న, సన్నకారు రైతులు ఒక్కబోరు వేసుకోవాలంటే రూ.లక్షలు వెచ్చించాల్సి వస్తుంది. అటువంటిది రూపాయి ఖర్చు లేకుండా ఉచితంగా బోర్లు వేయిస్తోంది.

- గ్రామాల్లో చిన్న, సన్నకారు రైతుల భూముల్లో బోర్లు
- జిల్లా వ్యాప్తంగా ఐదు క్లస్టర్లలో బోర్ల నిర్మాణం
- మెట్ట ప్రాంత రైతుల కళ్లలో ఆనందం

జిల్లాలో వేసిన బోర్ల సంఖ్య	బోర్ల నిర్మాణానికి వెచ్చించిన నిధులు
1,456	రూ. 12.74 కోట్లు



పొలాల్లో బోరు డ్రిల్లింగ్ చేస్తున్న దృశ్యం

పొదలకూరు: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్ష నేతగా తన పాదయాత్రలో పల్లెపల్లెను పలుకరిస్తూ మెట్టరైతులు పడుతున్న బాధలను గుర్తించి అధికారంలోకి వచ్చాక ఉచిత బోర్ల నిర్మాణానికి ఆనాడే శ్రీకారం చుట్టారు. వైఎస్సార్ జలకళ పథకంతో మెట్ట భూములను సస్యశ్యామలం చేశారు. జిల్లా వ్యాప్తంగా మెట్ట ప్రాంతాల్లో ఇప్పటి వరకు 1,456 బోర్లను రూ.12.74 కోట్లతో నిర్మించారు. జిల్లాను ఐదు క్లస్టర్లుగా విభజించి మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా బోర్ల మంజూరు, నిర్మాణంలో వేగం పెంపొందించారు. ప్రధానంగా పొదలకూరులో బోర్ల నిర్మాణం వేగం పెరిగింది. గతేడాది నావూరుపల్లి పంచాయతీలో 36 బోర్లు మంజూరైతే అన్ని పూర్తి చేశారు. ఇక్కడ 30 బోర్లలో జల విపరీతంగా పడిందని రైతులు ఆనందం వ్యక్తం చేశారు. 2 నుంచి 3 ఇంచ్‌ల నీరు పడడంతో రైతుల సంతోషానికి అవధులు లేవు. బోరుతో పాటు మోటారు, విద్యుత్ సౌకర్యం కల్పిస్తుంచారు. మెట్ట ప్రాంతానికి జలకళ పథకం వరప్రసాదినిగా మారింది. కందుకూరు క్లస్టర్ పరిధిలోకి వచ్చే కావలి మండలంలో కూడా బోర్ల నిర్మాణం వేగంగా పెరిగింది.


మెట్ట రైతులకు వరం

ప్రధానంగా మెట్ట రైతులకు వైఎస్సార్ జలకళ పథకం వరంగా మారింది. పొదలకూరు, కలువాయి, చేజర్ల, రాపూరు, సైదాపురం, మనుబోలు, వెంకటాచలం, ఆత్మకూరు, ఉదయగిరి, వరికుంటపాడు, దుత్తలూరు తదితర మెట్ట మండలాల్లో నిమ్మ, చీనీ, జామాయిల్, సవక పంటల సాగు విస్తారంగా ఉంది. ఈ పంటల సాగుకు ఉచితంగా నిర్మించే బోర్ల వల్ల నీటి లభ్యత ఏర్పడుతుంది. రైతులు సొంత నిధులతో బోరు నిర్మాణం చేపట్టాలంటే రూ.లక్ష నుంచి రూ.1.50 లక్షల ఖర్చు అవుతుంది. మోటారు, విద్యుత్ సౌకర్యం కల్పిస్తే మొత్తం రూ.4 లక్షల వరకు ఖర్చు చేయాల్సి వస్తుంది.

సచివాలయాల్లో దరఖాస్తులు

వైఎస్సార్ జలకళ పథకానికి అర్హులైన వారు సంబంధిత సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఐదెకరాల్లోపు మెట్ట రైతులు మాత్రమే పథకానికి అర్హులు. ప్రాధాన్యతా క్రమంలో రైతుల తోటలు, పొలాల్లో బోర్ల నిర్మాణం చేపట్టనున్నారు. ఇందుకు సంబంధించి ఎవరికీ ఎలాంటి నగదు చెల్లించాల్సిన అవసరం ఉండదు. కేసింగ్ పైపులతో సహా బోర్ల నిర్మాణం చేపడతారు. సుమారు రూ.350 అడుగుల వరకు డ్రిల్లింగ్ చేస్తారు. విద్యుత్ సౌకర్యం, మోటారు కనెక్షన్ ప్రస్తుతం పెండింగ్‌లో ఉంది. గతేడాది నిర్మించిన బోర్లకు మాత్రం విద్యుత్, మోటారు సౌకర్యాలను కల్పించారు.

ఇచ్చిన హామీని నెరవేర్చుతున్నారు



వైఎస్ జగన్‌హన్‌రెడ్డి చేపట్టిన ప్రజాసంకల్పయాత్రలో ఉచిత బోర్ల నిర్మాణానికి హామీ ఇచ్చారు. సీఎం ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ మెట్ట ప్రాంతంలో బోర్ల నిర్మాణం చేపడుతున్నారు. ఇందువల్ల చిన్న, సన్నకారు రైతులకు ఎంతో మేలు జరుగుతుంది.

– వై.పెంచలరెడ్డి, రైతు, ఏఎంసీ చైర్మన్, పులికల్లు

రైతులకు ఎంతో మేలు



బోర్లు వేసుకోలేని చిన్న, సన్నకారు రైతులకు వైఎస్సార్ జలకళ వల్ల ఎంతో మేలు జరుగుతోంది. మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని బోర్లను మంజూరు చేయిస్తున్నారు. సాగునీటి లభ్యత ఉన్న రైతులు దరఖాస్తు చేసుకోవడం లేదు.

– ఎం.మోహన్‌రాజు, రైతు, దుగ్గుంటరాజుపాళెం

ప్రాధాన్యతా క్రమంలో నిర్మాణం



ప్రాధాన్యతా క్రమంలో జలకళ పథకంలో బోర్ల నిర్మాణం చేపడుతున్నాం. కరోనా, వర్షాల వల్ల కాంట్రాక్టర్ అందుబాటులో లేకపోవడంతో పథకంలో బోర్ల నిర్మాణం వేగం తగ్గింది. ఇప్పుడు వేగం పెరగడం వల్ల రైతుల నుంచి ఒత్తిడి కూడా పెరిగింది. అర్హులైన ప్రతి రైతుకు బోర్లను ఉచితంగా వేయడం జరుగుతుంది.

– డీ వెంకటరావు, పీడీ, డ్వామా

నేటి నుంచే 'ఎమ్మెల్సీ' నామినేషన్ల స్వీకరణ

- నేడు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల
- స్థానిక సంస్థల ఎమ్మెల్సీకి నెల్లూరులో, టీచర్స్, పట్టభద్రుల ఎమ్మెల్సీలకు తిరుపతిలో
- జేసీ చాంబర్‌లో నామినేషన్ల స్వీకరణకు ఏర్పాటు



నామినేషన్ల ప్రక్రియ వివరాలు వెల్లడిస్తున్న వివరిస్తున్న జేసీ కూర్మనాథ్

నెల్లూరు (అర్బన్): ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలతో పాటు జిల్లాలోని స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికకు సంబంధించి గురువారం నోటిఫికేషన్ విడుదల కానుంది. ఇదే రోజు నుంచి ఈ నెల 23 వరకు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ జరనుంది. ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీల నామినేషన్లు తిరుపతిలో దాఖలు చేయాల్సి ఉండగా, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికకు సంబంధించి నెల్లూరు కలెక్టరేట్‌లోని జేసీ చాంబర్‌లో నామినేషన్లు స్వీకరించనున్నారు. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికకు సంబంధించి ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా జేసీ కూర్మనాథ్‌ను కలెక్టర్ నియమించారు. ఈ మేరకు జేసీ కూర్మనాథ్ బుధవారం విలేకరులతో మాట్లాడుతూ 16 నుంచి 23 వరకు నామినేషన్లు స్వీకరిస్తామని, 24న స్క్రూటినీ, 25, 26 తేదీల్లో ఉపసంహరణకు అవకాశం ఉందన్నారు. 27న మధ్యాహ్నం 3 గంటల తర్వాత పోటీలో ఉన్న అభ్యర్థుల వివరాలను ప్రకటిస్తామన్నారు. పోటీ చేసే అభ్యర్థులు ఒక్కొక్కరు రూ.5 వేలు డిపాజిట్ చేయాలని, పోటీ చేసే అభ్యర్థిని 10 మంది బలపరచాలన్నారు. ఒక అభ్యర్థి నాలుగు సెట్ల వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చన్నారు. పార్టీల గుర్తుల మీద ఎన్నికలు జరగబోవన్నారు. పోటీచేసే అభ్యర్థుల పేర్లు మాత్రమే బ్యాలెట్ పేపర్‌లో ఉంటాయన్నారు. అయితే పోటీ చేసేవారు ఏ పార్టీ తరఫున పోటీ చేయాలనుకుంటే ఆ పార్టీ తరఫున బీఫారం అందజేయాల్సి ఉంటుందన్నారు. నామినేషన్ సందర్భంగా మూడు వాహనాలకు, పోటీ చేసే అభ్యర్థితో పాటు ఐదుగురిని మాత్రమే కలెక్టరేట్ లోకి అనుమతిస్తామన్నారు.

763 ఓట్లు.. 5 పోలింగ్ కేంద్రాలు

స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికకు సంబంధించి జిల్లా వ్యాప్తంగా 763 ఓట్లున్నాయన్నారు. ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, కార్పొరేటర్లు/కౌన్సిలర్లు ఓటేస్తారన్నారు. వీరి కోసం ఆత్మకూరు, కావలి, నెల్లూరు, గూడూరు, సూళ్లూరుపేటల్లో మొత్తం కలిపి 5 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు.

సోమశిలలో 64.757 టీఎంసీలు

సోమశిల: జలాశయంలో బుధవారానికి 64.757 టీఎంసీలు ఉన్నాయి. ఎగువ నుంచి 1,258 క్యూసెక్కుల వరద వస్తోంది. పెన్నార్‌డెల్టాకు 1,920, ఉత్తర కాలువకు 730, దక్షిణకాలువకు 320, కండలేరుకు 50 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు.



ప్రభువు మృతినొందు మృతులు ధన్యులు. ప్రకటన 14:13

ఆదరణ కూటము

కీ.శే. శ్రీమతి కాకి మహాలక్ష్మమ్మ గారు తేది 09-02-2023న స్వర్గస్తులైనారు. తేది 16-02-2023న ముత్తుకూరు, బి.సి.కాలనీలోని నివాస గృహమందు ఆదరణ కూడిక జరుగును. కావున తెలియజేయడమైనది. అశ్రునయనాలతో...

ఇట్లు, కుమారులు :
కాకి ప్రసాద్,
కాకి విజయభాస్కర్

పాపం చెంచయ్య

- చికిత్స కోసం పెద్దాస్పత్రికి వెళ్లిన పక్షవాత రోగి
- సహాయకుడు లేరని బయటకు పంపేసిన వైనం
- ప్రభుత్వ బడిలో వృద్ధుడికి ఆశ్రయం



ప్రభుత్వ స్కూల్ వరండాలో ఉన్న చెంచయ్య

నెల్లూరు(అర్బన్): పెద్దాస్పత్రిలో కొందరు డాక్టర్లకు జాలి, దయ, మానవత్వం లేదంటుంటారు. వారు కఠినాత్ములని పేరుంది. ఇది మరోసారి రుజువైంది. ఏ ఆసరాలేని వారు జబ్బున పడి నెల్లూరు పెద్దాస్పత్రికి వస్తే వైద్యం అందించాలి. అయితే అందుకు విరుద్ధంగా ఓ నిరుపేద పక్షవాత రోగిని బలవంతంగా బయటకు పంపేసిన ఘటన ఆలస్యంగా బుధవారం వెలుగులోకి వచ్చింది.

గంధళ్ల చెంచయ్య అనే గిరిజనుడి వయసు సుమారు 75 సంవత్సరాలు. నెల్లూరు సమీపంలోని సాలుచింతల వద్ద ఉన్న ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల పక్కనే నివాసం ఉండేవాడు. ఆయన అనాథ. గత నెల 29వ తేదీన పక్షవాతానికి గురయ్యాడు. ఒక కాలు, ఒక చేయి చచ్చుపడిపోయింది. దీంతో ఆ ప్రభుత్వ పాఠశాలకు చెందిన మోహన్ అంబేడ్కర్ అనే ఉపాధ్యాయుడు చొరవ తీసుకుని కోవూరులోని ప్రభుత్వాస్పత్రిలో చేర్చాడు. అక్కడి డాక్టర్లు ఒకరోజు తర్వాత సహాయకుడు లేకుండా తాము వైద్యం అందించలేమని చెప్పడంతో చెంచయ్యను టీచర్ గత నెల 31వ తేదీన నెల్లూరు నగరంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి (పెద్దాస్పత్రి) క్యాజువాలిటీ వార్డులో చేర్చారు. ఏదైనా అవసరం ఉంటే ఫోన్ చేయమని ఆస్పత్రి డాక్టర్లకు తన నంబర్ ఇచ్చారు.

ఎవరూ లేరంటూ..

పెద్దాస్పత్రి డాక్టర్లు ఈనెల 1వ తేదీన చెంచయ్యకు వైద్యం అందించారు. 2వ తేదీ మధ్యాహ్నం చెంచయ్యకు సహాయకుడు లేరంటూ బలవంతంగా డిశ్చార్జ్ చేసి క్యాజువాలిటీ ఎదురుగా ఉన్న రోడ్డుపై వదిలేశారు. ఆస్పత్రిలో చేర్పించిన ఉపాధ్యాయుడికి కనీస సమాచారం ఇవ్వలేదు. దీంతో చెంచయ్య సరిగా మాట్లాడలేక, నడవలేక నరకయాతన అనుభవించాడు. 2వ తేదీ సాయంత్రం టీచర్ పెద్దాస్పత్రికి చెంచయ్యను చూసేందుకు వచ్చేసరికి రోడ్డుపై ఉన్నాడు. ఏమి జరిగిందని మోహన్ ఆరాతీయగా చెంచయ్య తనను బయటకు పంపేశారని కన్నీరుమున్నీరయ్యాడు. ఈ విషయమై ఉపాధ్యాయుడు డాక్టర్లతో వాదనకు దిగారు. రోగికి సహాయకుడు లేకపోతే కనీసం అడ్మిషన్ చేసిన తనకు సమాచారం ఇవ్వాలి కదా అని నిలదీశాడు. ఫోన్ నంబర్ ఇచ్చి వెళ్లాను కదా.. ఎందుకు చెప్పలేదని ప్రశ్నించాడు. దీంతో వైద్య సిబ్బంది చెంచయ్యే డిశ్చార్జ్ చేయాలని కోరాడంటూ చెబుతున్నారు. ఈ విషయమై ఉపాధ్యాయుడు వైద్యశాఖ రాష్ట్ర ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. చెంచయ్యను తీసుకుని ప్రైవేట్ డాక్టర్‌కు చూపించారు. ఆయన ఇచ్చిన మందులు తీసుకుని చెంచయ్యను తమ స్కూల్ వరండాలో ఉంచారు. భోజన సదుపాయం కల్పించారు.

సానుభూతి ఉండాలి కదా..

ప్రభుత్వాస్పత్రిలో పేదలు, ఏ ఆసరా లేని అభాగ్యులకు వైద్యం అందించాలి. ఇదే నమ్మకంతో నడవలేని చెంచయ్యను వైద్యం కోసం పెద్దాస్పత్రిలో అడ్మిట్ చేశా. అయితే ఒక్క రోజు వైద్యం చేసి సహాయకుడు లేడనే సాకుతో తనకు కూడా చెప్పకుండా రోగిని బయటకు పంపేయడం ఎంతవరకు న్యాయం. కనీస సానుభూతి ఉండాలి కదా..

– మోహన్ అంబేడ్కర్, యూపీ స్కూల్ టీచర్, సాలుచింతల

వైద్యం అందించాం

చెంచయ్యకు వైద్యం అందించాం. కొంతవరకు కోలుకున్నాడు. అయితే రోగికి ఎవరో ఒకరు సహాయకుడు ఉండాలి. అలా లేని వారి కోసం ప్రత్యేక వార్డు ఉంది. చెంచయ్య డిశ్చార్జ్ అవుతానని చెప్పాడు. వైద్యం అందించకుండా పంపేశామనేది కరెక్ట్ కాదు.

– డాక్టర్ సిద్ధానాయక్, సూపరింటెండెంట్, జీజీహెచ్

హత్యాయత్నం కేసులో ఇద్దరి అరెస్ట్

- ప్రధాన నిందితుడు సమీపై రౌడీషీట్
- నగర డీఎస్పీ డి.శ్రీనివాసరెడ్డి వెల్లడి



మాట్లాడుతున్న డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, పక్కన ఇన్‌స్పెక్టర్ సీతారామయ్య

నెల్లూరు(క్రైమ్): వైఎస్సార్‌సీపీ కార్యకర్త సమీర్‌ఖాన్‌పై హత్యాయత్నం కేసులో గంటల వ్యవధిలోనే ప్రధాన నిందితుడితోపాటు మరొకరిని పోలీసులు అరెస్ట్ చేశారు. నగర డీఎస్పీ డి.శ్రీనివాసరెడ్డి నెల్లూరులోని తన కార్యాలయంలో దర్గామిట్ట ఇన్‌స్పెక్టర్ సీహెచ్ సీతారామయ్యతో కలిసి బుధవారం వివరాలు వెల్లడించారు. బాధితుడు సమీర్‌ఖాన్ ఫిర్యాదు మేరకు ముగ్గురు నిందితులపై హత్యాయత్నం కేసు నమోదు చేశారు. ఇన్‌స్పెక్టర్ సీతారామయ్య నేతృత్వంలో ప్రత్యేక బృందాలు సమీ, మున్వర్‌ను సారాయంగడి సెంటర్ వద్ద పట్టుకున్నారు. పరారీలో ఉన్న మరో నిందితుడి కోసం గాలిస్తున్నారు. సమీర్‌ఖాన్‌పై నిందితుడు హత్యాయత్నానికి పాల్పడిన దృశ్యాలు బుధవారం సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

త్వరలో రౌడీషీట్

సమీపై గతంలో చిన్నబజారు పోలీసుస్టేషన్‌లో రౌడీషీట్ ఉండేదని, తర్వాత తొలగించారని డీఎస్పీ తెలిపారు. ప్రస్తుతం నేరాలకు పాల్పడుతుండటంతో మళ్లీ రౌడీషీట్ తెరుస్తున్నామని చెప్పారు. సోషల్ మీడియా వేదికగా కవ్వింపు చర్యలకు పాల్పడేలా పోస్టులు పెడితే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. సమావేశంలో దర్గామిట్ట ఎస్సైలు డి.విజయకుమార్, వెంకటాద్రి నాయుడు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన అంతర్‌జిల్లాల ఆర్చరీ పోటీలు

పార్వతీపురం టౌన్: పార్వతీపురం మన్యం జిల్లాలో మూడు రోజులుగా జరుగుతున్న అంతర్ జిల్లాల ఆర్చరీ పోటీలు బుధవారంతో ముగిశాయి. విజేతలకు జాయింట్ కలెక్టర్ ఒ.ఆనంద్ పతకాలు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గెలుపోటములు సహజమని, క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. విజేతలందరూ జాతీయ, అంతర్జాతీయస్థాయిలో రాణించి రాష్ట్రానికి, దేశానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో డీఈఓ ఎస్‌డీవీ రమణ, క్రీడల చీఫ్ కోచ్ ఎస్.వెంకటరమణ, కోచ్‌లు గాంధీ, ఎం.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. అండర్–14 బాలుర విభాగంలో నెల్లూరు జిల్లాకు చెందిన జి.వెంకటలోకేశ్ ప్రతిభ చూపాడు.

కోటప్పకొండ బందోబస్తుకు నెల్లూరు పోలీసులు

నెల్లూరు(క్రైమ్): కోటప్పకొండలో మహాశివరాత్రి వేడుకల నేపథ్యంలో బందోబస్తు విధులు నిర్వహించేందుకు బుధవారం రాత్రి నెల్లూరులోని పోలీసు కవాతు మైదానం నుంచి 336 మంది జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది ప్రత్యేక వాహనాల్లో తరలివెళ్లారు. వారు గురువారం ఉదయం 9 గంటలకు కోటప్పకొండలో నరసారావుపేట డీఎస్పీ వద్ద రిపోర్ట్ చేయనున్నారు. ఈనెల 18వ తేదీ వరకు అక్కడ విధులు నిర్వహిస్తారు. బందోబస్తు విధులకు వెళ్లిన వారిలో ఇద్దరు సీఐలు, 17 మంది ఎస్సైలు, 83 మంది ఏఎస్సై/హెచ్‌సీ, 117 మంది కానిస్టేబుల్స్, 11 మంది మహిళా కానిస్టేబుల్స్, 84 మంది హోంగార్డులు, నలుగురు మహిళా హోంగార్డులు, 18 మంది ఏఆర్ సిబ్బంది ఉన్నారు.

హెడ్‌కానిస్టేబుల్‌పై సస్పెన్షన్ వేటు

కందుకూరు: పట్టణ పోలీస్‌స్టేషన్‌లో హెడ్‌కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న ఎస్.మాధవరావుపై సస్పెన్షన్ వేటు పడింది. ఈ మేరకు సస్పెండ్ చేస్తూ ఎస్పీ విజయారావు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. పోలీస్ ప్రవర్తనా నియమావళిలో భాగంగా హెడ్‌కానిస్టేబుల్‌పై చర్యలు తీసుకున్నారు. ప్రధానంగా స్టేషన్ ఎదురుగా రోడ్డుపై వ్యాపారం చేసుకునే ఓ మహిళతో మాధవరావు అసభ్యకరంగా ప్రవర్తించడంతో ఆమె పోలీస్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసింది. ఈ ఘటనపై ఎస్పీ విచారణకు ఆదేశించి నివేదిక తెప్పించుకున్నారు. దీని ప్రకారం హెడ్‌కానిస్టేబుల్ మహిళతో అసభ్యకరంగా ప్రవరించినట్లు రుజువుకావడంతో సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ విషయాన్ని డీఎస్పీ కండే శ్రీనివాసులు ధ్రువీకరించారు.

విద్యుత్ సిబ్బందిపై దాడి

- కార్యాలయంలోకి వెళ్లి చంపుతానంటూ బెదిరింపు
- నిందితుడిపై పోలీస్ కేసు నమోదు

నెల్లూరు(క్రైమ్): విద్యుత్ సర్వీస్‌ను డిస్ కనెక్ట్ చేసేందుకు వెళ్లిన లైన్‌మెన్‌పై ఓ షాపు నిర్వాహకుడు దాడి చేశాడు. సర్వీస్ తొలగిస్తావా అంటూ వెంబడించి మరీ కొట్టాడు. కార్యాలయంలోకి వెళ్లి రాయితో దాడిచేయడంతోపాటు చంపుతానని బెదిరించాడు. పోలీసుల కథనం మేరకు.. నవాబుపేట ఎఫ్‌సీఐ కాలనీకి చెందిన బి.హరిప్రసాద్‌రావు ఏపీ ఎస్పీడీసీఎల్‌లో వెస్ట్–2 రాజేంద్రనగర్ సబ్‌స్టేషన్‌లో లైన్‌మెన్‌గా పని చేస్తున్నాడు. కామాటివీధికి చెందిన ఎండీ మహబుల్లా పొర్లుకట్ట సమీపంలో చికెన్‌షాపు నిర్వహిస్తున్నాడు. ఆయన విద్యుత్ బకాయిలు చెల్లించకపోవడంతో విద్యుత్ సర్వీస్ డిస్ కనెక్ట్ లిస్ట్‌లో ఉంది. బుధవారం హరిప్రసాదరావు ఏఈఈ ఆదేశాల మేరకు సదరు సర్వీస్‌ను డిస్ కనెక్ట్ చేశాడు. మహబుల్లా నా సర్వీస్‌ను డిస్ కనెక్ట్ చేసేందుకు నీకు ఎంత ధైర్యం రా అంటూ దుర్భాషలాడుతూ లైన్‌మెన్‌పై దాడిచేయడంతో ఆయన తప్పించుకుని రోడ్డుపై పరుగులు తీశాడు. నిందితుడు రోడ్డుపై తరుముతూ కొట్టడంతో హరిప్రసాద్‌రావు సబ్‌స్టేషన్‌లోకి వెళ్లాడు. మహబుల్లా అక్కడికి వెళ్లి లైన్‌మెన్‌పై రాయితో దాడిచేసి చంపేస్తానని బెదిరించడంతోపాటు విధులకు ఆటంకం కలిగించాడు. అక్కడున్న సిబ్బంది మహబుల్లాను అడ్డుకున్నారు. ఈ మేరకు బాధిత లైన్‌మెన్ సంతపేట పోలీసులకు ఫిర్యాదు చేశాడు. నిందితుడిపై సంతపేట పోలీసులు కేసు నమోదు చేశారు.

దోచుకున్న సొత్తు రూ.1.74 కోట్లు



వివరాలు తెలుసుకుంటున్న పోలీసులు (ఫైల్)

- విశ్రాంత జేడీ పక్క ఇంట్లోనూ చోరీకి యత్నం
- ఆధారాలు దొరక్కుండా దొంగల జాగ్రత్తలు
- పోలీసులకు సవాల్‌గా మారిన కేసు
- విభిన్న కోణాల్లో దర్యాప్తు

నెల్లూరు(క్రైమ్): నెల్లూరు మిలటరీకాలనీలోని విశ్రాంత మైనింగ్ జేడీ ఇంట్లో దుండగులు దోచుకున్న సొత్తు విలువ రూ.కోటి కాదు.. అక్షరాల రూ.1.74 కోట్లు. అత్యాశకుపోయిన దుండగులు పక్క ఇంట్లోనూ చోరీకి యత్నించారు. అయితే చిన్నపాటి ఆధారం దొరక్కుండా జాగ్రత్త పడ్డారు. దీంతో పోలీసులకు ఈ కేసు సవాల్‌గా మారింది. ఎస్పీ సీహెచ్ విజయారావు ఆదేశాల మేరకు దర్గామిట్ట ఇన్‌స్పెక్టర్ సీహెచ్ సీతారామయ్య నేతృత్వంలోని ప్రత్యేక బృందాలు విభిన్న కోణాల్లో దర్యాప్తు వేగవంతం చేశాయి. దుండగులు పక్కాగా రెక్కీ వేసి చోరీకి పాల్పడినట్లు తెలుస్తోంది. దీంతో ఇంటి పరిసర ప్రాంతాలను ప్రత్యేక బృందాలు జల్లెడ పడుతున్నాయి.

ఏం చేస్తున్నారంటే..

మిలటరీకాలనీలో ఇళ్ల నిర్మాణాలు జరుగుతుండటంతో అక్కడ పనిచేస్తున్న వారు ఎవరైనా ఈ ఘటనకు పాల్పడ్డారా? అనే కోణంలోనూ విచారిస్తున్నారు. కొండాయపాళెం గేటు, ఉమ్మారెడ్డిగుంట, రామ్‌నగర్, క్రాంతినగర్, మిలటరీకాలనీలోకి.. బయటకు వెళ్లే అన్ని రహదారుల వద్ద ఉన్న సీసీ కెమెరా పుటేజీలను పరిశీలిస్తున్నారు. ఆ ప్రాంతాల్లో పాత నేరస్తులు ఎవరైనా ఉన్నారా?, ఉంటే ప్రస్తుతం ఎక్కడున్నారు?, ఏం చేస్తున్నారు? తదితరాలను ఆరాతీస్తున్నారు. ఈ తరహా నేరాలకు పాల్పడినవారు, జైలు నుంచి ఇటీవల విడుదలైన పాతనేరస్తుల జాబితాను సేకరించి పరిశీలిస్తున్నారు. ఘటనకు రెండురోజుల ముందు, రెండురోజుల తర్వాత సెల్‌ఫోన్ టవర్‌డంప్‌ను సేకరిస్తున్నారు. ఇది ఇలా ఉంటే అక్కడ అద్దెకు ఉంటున్నవారు ఎక్కువగా ఆన్‌లైన్‌లో ఫుడ్ ఆర్డర్ చేసి తెప్పించుకుంటున్నారని విచారణలో తేలడంతో వారేమైనా ఈ ఘటనకు పాల్పడి ఉంటారా అనే కోణంలో పరిశీలిస్తున్నారు. ఆన్‌లైన్ ఫుడ్ సరఫరా చేసే ఓ ప్రముఖ కంపెనీకి చెందిన సిబ్బంది జాబితాను తెప్పించారు. వారిని ఒక్కొక్కరిగా పోలీసులు విచారిస్తున్నట్లు సమాచారం.

పెరిగిన నగదు

దుండగులు రూ.కోటి సొత్తు దోచుకెళ్లారని పోలీసు అధికారులు తెలిపారు. అయితే విచారణలో అది కాస్తా రూ.1,74,46,000 అని తేలింది. దుండగులు మాస్టర్ బెడ్‌రూంలోని ఐరన్ అల్మారాను పగులగొట్టి అందులో ఉన్న 1,824 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.99 లక్షల విలువచేసే డైమండ్ ఆభరణాలు, రూ.2.50 లక్షల నగదు దోచుకెళ్లినట్లు విచారణలో తేలినట్లు పోలీస్ అధికారులు తెలిపారు. అంతటితో ఆగని దుండగులు పక్కనున్న ఇంట్లోనూ చోరీకి యత్నించినట్లు తెలుస్తోంది. అది సాధ్యం కాకపోవడంతో కిటికీ వద్ద ఉన్న బ్యాగ్‌ను తీసుకుని అందులో ఉన్న నగదును అపహరించుకెళ్లినట్లు పోలీసులు విచారణలో గుర్తించినట్లు తెలిసింది. అన్ని అంశాలను పరిశీలిస్తూ కేసును ఛేదించేందుకు పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రయత్నిస్తున్నారు.

మృతురాలు ఆత్మకూరు వాసి

ఆత్మకూరు: ఆత్మకూరు మేజర్ చెరువులో మంగళవారం గుర్తుతెలియని మహిళ మృతదేహాన్ని గుర్తించిన విషయం తెలిసిందే. ఆ మహిళను పట్టణంలోని బ్రాహ్మణవీధికి చెందిన మేకల పద్మావతి (52)గా గుర్తించినట్లు ఎస్సై శివశంకర్రావు బుధవారం తెలిపారు. ఆయన కథనం మేరకు.. ఆమె సన్నకారు రైతు ఎం.చంద్రమౌళి భార్య. వారికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. కాగా పద్మావతి మానసికంగా ఒత్తిడికి లోనై ముభావంగా ఉంటోంది. ఈక్రమంలో మూడురోజుల క్రితం ఇంటి నుంచి వెళ్లిపోయింది. ఆమె ఆచూకీ కోసం భర్త, బంధువులు ప్రయత్నించారు. ఈక్రమంలో చెరువులో లభించిన మృతదేహం పద్మావతిదిగా గుర్తించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించారు.

పొదలకూరు నిమ్మధరలు (కిలో)

పెద్దవి	: రూ.50
సన్నవి	: రూ.40
పండ్లు	: రూ.15



నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు

బ్రాయిలర్ (లైవ్)	: 95
లేయర్ (లైవ్)	: 75
బ్రాయిలర్ చికెన్	: 172
బ్రాయిలర్ స్కిన్‌లెస్	: 192
లేయర్ చికెన్	: 128



సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

DIRECT FINAL YEAR

■ Last Chance:10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT,B.Tech,Diploma,MA,M.Com,M.Sc, MBA,MCA.Regular/lateral entry.9381287629 [T-4004]

REAL ESTATE

■ స్పాట్ క్యాష్‌తో కనుపర్తిపాడులోని శ్రీగిరి, రాజ్యలక్ష్మీ, వెంకటరమణ, వసుధ, ఆర్.కె, విజయలక్ష్మీ, కావేరి, సిరి లేఅవుట్లలోని ప్లాట్‌లు కొనబడును, అమ్మబడును. 98494 89529. [NA-10465]

PLOT FOR SALE

■ పొట్టేపాలెం దగ్గరల్లో అం॥ 32వేలకే DTCP ప్లాట్లు, దొడ్లడైరీ దగ్గర 25,27,అం॥ DTCP ప్లాట్లు అం॥ 36వేలు మాత్రమే. NTRనగర్ దగ్గర్లో ప్లాట్లు కలవు. త్వరపడండి.సంప్ర: 90145 48485. [NA-21728]

■ నెల్లూరు రైల్వేస్టేషన్‌కు 8కి.మీ దూరంలో నరుకూరుసెంటర్ అతిసమీపంలో,పూర్తి డెవలెప్మెంట్‌తో అంకణం 60 వేలకే ప్లాట్‌లు అమ్మబడును. సెల్: 6281411178, 9121452347. [NA-10460]

■ గొప్ప తగ్గింపు ఆఫర్. కాకుపల్లిలో నుడా Plot (20 Ank.)16లక్షలు మాత్రమే. త్వరగా బుకింగ్ చేసుకోండి. సంప్రదించండి: 99492 11140. [NA-10464]

■ నెల్లూరు టౌన్‌కి దగ్గరలో ధనలక్ష్మీపురం ముత్తుకూరు రోడ్డు జెన్కో హౌసెస్ మధ్య అం॥ కేవలం 50వేలు- 80వేలు వరకు నుడా అప్రూవల్, బ్యాంక్ లోన్ సౌకర్యం స్పాట్ రిజిస్ట్రేషన్. 7661963007. [NA-21729]

■ నెల్లూరు నారాయణ ఇంజినీరింగ్ కాలేజి NH5 దగ్గరగా DTCPనుడా అప్రూవ్డ్ ప్లాట్లు కలవు. మరియుV.P.Rకళ్యాణమండపందగ్గరగా,ఈనాడు ఆఫీస్ దగ్గరగా ప్లాట్లు కలవు. అం॥ 50, 25,33. సంప్రదించండి: K.V.R, సెల్: 95734 75039 [N-1226109]

SERVICES

ASTROLOGY

■ ప్రకాశం జిల్లా, జరుగుమల్లి(మం), నర్సింగోలు గ్రామం నందు 18-02-23 మహాశివరాత్రితో కూడిన శని త్రయోదశి పర్వదినాన ప్రత్యేక లింగరూప శనిభగవానునికి జరుగు తైలాభిషేకములో పాల్గొనుటకు భక్తులు తరలిరండి. ✆ 9912858165, 9000434016 [G-1133]

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్. ✆ 76508 91999 [B-786676]

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 90009 92521 [B-2282]

■ బంగారం బ్యాంకులలో, ఇతర సంస్థలలో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. స్పాట్ క్యాష్. సంప్ర : ✆ 96590 57777 [B.895]

WANTED

■ Wanted Experience PRO's Salary: 16,000/- + Dialy 250/-. Contact: 84998 16075. [NA-5357]

■ Wanted Graphic Designer: Min.2 Yrs of Exp. Should be able to work on Corel draw,Photoshop&GoodKnowledgeinDigital Marketing. Maguntalayout. 9121007007. [NA-5355]

LOST

I, KETHU SATYANARAYANA S/o.KETHU SANKARA REDDY Residing at Galipalem Village, Yeturi Post, Chejerla Mandalam, SPSR Nellore dt. AP. I have lost my Passport bearing No. F3301352 While I was taking Xerox copy in Sindhu Pallavi Xerox shop, Near Annapurna Apartment, Balaji Nagar, Nellore on 22/11/2022.If anyone found please inform at the above address.

■ Wanted Bank Field Verification Executives Atmakur Town, Podalakur Town, Udayagiri. Contact: 72888 03402, 90307 43622. [NA-5363]

■ కారు డ్రైవర్ కావలెను, బాలాజీ నగర్, నెల్లూరు, జీతం: 15,000, Time: 8.00 A.M to 8.00 P.M, Contact Cell: 9550281087. [T-4006]

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్‌టైం/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 10-15వేలు వరకు సంపాదన. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586 [G-781829]

■ చాక్లెట్స్, బిస్కెట్స్, మిక్చర్స్, గ్రోసరి ప్రొడక్ట్స్ సేల్స్ చేయుటకు అనుభవం గల మార్కెట్ ఎగ్జిక్యూటివ్స్ మరియు కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. సంప్రదించండి: 97047 94894. [N-785401]

■ శుభలక్ష్మి పసుపు పొడి వారికి పని చేయుటకు కలెక్షన్ / ఆర్డర్స్ కోసం 3 జెంట్స్/ లేడీస్ కావలెను. పోతిరెడ్డిపాళెం. వివరములకు సంప్రదించండి: 9247888909. [N-1226105]

■ నెల్లూరులోని ప్రముఖ విద్యా సంస్థకు కంప్యూటర్ అనుభవం కలిగిన లేడీ రిసెప్షనిస్ట్ కావలెను. సంప్రదించండి: 91008 02100. [NA-560]

■ నెల్లూరులోని బి.వి.నగర్ నందు ప్రముఖ విద్యా సంస్థలో స్కూల్ వ్యాన్ డ్రైవర్‌గా పని చేయుటకు అనుభవం గల డ్రైవర్లు కావలెను. జీతం: 12,000/-. సంప్రదించండి: 84998 16075. [NA-5362]

■ రామూస్ సూపర్ మార్కెట్ (గాంధీనగర్, కృష్ణ చైతన్యస్కూల్‌దగ్గర)నందు పని చేయుటకు డేటా ఎంట్రీఆపరేటర్స్(Qlf.ఇంటర్/డిగ్రీ), సూపర్‌వైజర్స్ కావలెను. సంప్రదించండి: 98499 97918. [NA-562]

■ ఫోటో స్టూడియో (నెల్లూరు)లో పని చేయుటకు ఫోటోషాప్‌లోఅనుభవం ఉన్న కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. వివరములకు సంప్రదించండి: 94945 47487, 93476 37765. [NA-1525]

■ ఫెయిత్ డా॥ రమణి BPT, MIAP, 10th చదివిన అమ్మాయిలు, ఫిజియో అసిస్టెంట్లుగా, ఆయా కావలెను. మధురా స్వీట్స్ ఎదురు వీధి, బృందావనం, 2వ వీధి, నెల్లూరు. 92464 65433. [NA-21710]

■ KTM బైక్ షోరూం నందు పని చేయుటకు 2 వీలర్ నందు అనుభవము కలిగిన బైక్ మెకానిక్స్ కావలెను. HDFC బ్యాంక్ ఎదురుగా, వేదాయపాలెం, నెల్లూరు. 70135 69289. [NA-1473]

■ రియల్ ఎస్టేట్ ఆఫీసులో పని చేయుటకు కంప్యూటర్ పరిజ్ఞానం కలిగిన లేడి టెలికాలర్, సైట్‌ఇన్‌ఛార్జ్,మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం+కమీషన్. సంప్ర: 77807 68740. [NA-21725]

■ నెల్లూరు,బోసుబొమ్మదగ్గరగలRKTపెట్రోలు బంకులో నైట్/24గంటలడ్యూటీకి యువకులు, డే డ్యూటీకి యువతి / యువకులు కావలెను. సంప్రదించండి:9550189885,9908299973. [NA-5344]

■ కొత్తగా ప్రారంభించిన మా కంపెనీలో 39 (స్త్రీ/పు) ఉద్యోగ అవకాశాలు. జీ : 14వేలు +DA 6వేలు + ఫ్రీ రూం.అ:7th-డిగ్రీ,ITI,డిప్లొమా.బాలాజీనగర్,మగ్న సూపర్ మార్కెట్ ఎదురుగా, నెల్లూరు. సెల్ : 99085 66508 [L-794427]

■ భారతదేశంలో ప్రఖ్యాతి గాంచిన కంపెనీ నెల్లూరులో పనిచేయుటకు ఆఫీస్ ఇంచార్జ్ కావలెను. Qualification ఏదైనా డిగ్రీ, ✆ 9440351657. [T-1196849]

■ మీ స్వంత జిల్లాలో కార్పొరేట్ బ్యాంకింగ్ రంగంలో ఉద్యోగాలు కలవు. Any Degree, జీ:20,000& above (అనుభవం ప్రకారం),వ:30 సం.లోపు. 8297797197. [T-4001]

■ త్రివేణి హోం కేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొడానికి వర్కర్స్ / నర్సులు కావలెను.ఫ్రీవసతి+భోజనం.జీ:20K. ఏజెంట్స్ కమీషన్ 5K , Ph: 9848597888. [H-786834]

■ షిర్డీసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో పనిచేయుటకు లేడీవార్డెన్స్, లేడీ సూపర్ వైజర్స్, నర్సులు, కాంపౌండర్స్, ఆయాలు, భార్యాభర్తలు, వాచ్‌మెన్ కావలెను. Ph: 9391036931, 9246585901 [HA-9790]

■ VIP's ఇంట్లో పేషెంట్‌ని చూసుకోడానికి స్త్రీలు/ పురుషులు అటెండెంటుగా కావలెను. ఆయా, వార్డ్ బాయ్స్, నర్సులు, వంటవారు, Rmp, Dr, Q:5th- డిగ్రీ. 10-30 వేలు జీతం, భో+రూం ఫ్రీ, Hyd, Ph: 7995374999 [HA-998]

■ నెల్లూరుటౌన్, గూడూరు, బుచ్చి, ఇందుకూరుపేట, అల్లిపురం, ముత్తుకూరు & కావలి ప్రాంతాలలో కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ మరియు నెల్లూరు టౌన్ లేడీ టెలికాలర్స్, టీమ్ లీడర్స్, ఆఫీస్ బాయ్, కావలెను. Ph: 9392915944, 9392915938 [HA-1001]

■ నెల్లూరు జిల్లా పంటపాలెం దగ్గర పామాయిల్ ఫ్యాక్టరీ నందు పని చేయుటకు సెక్యూరిటి గార్డులు కావలెను. జీతం: 8గం॥ 26 రోజులు- 12,000. ఉచిత వసతి కలదు. MAX Security Agency. సంప్ర:77309 44033, 98663 48757. [NA-5354]

■ మధుసూదన్ ఆటో ఫైనాన్స్ నందు పనిచేయుటకు అసిస్టెంట్ మేనేజర్ (జీ॥18to25వేలు)& బిజినెస్ కమ్ కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ (జీ॥10 to 15వేలు)గా అనుభవంగల వారు కావలెను. ఇంటర్వ్యూ తేది: 19.2.23. సం॥ ✆ 9298900999, 8886688944. [O-786938]

■ మర్చంట్ నేవీలో ఖాళీలు పురుషుల కోసం డైరెక్ట్ షిప్పింగ్ కంపెనీ ఖాళీలు. విభాగం: ఇంజిన్, డెక్, కుక్. వయసు: 18-28. అర్హత:10వ తరగతి ఉత్తీర్ణత & అంతకంటే ఎక్కువ. Makira Marine Services Pvt. Ltd. Hyderabad (Telangana), Palakkad (Kerala) Ph: 6238686422. [H-787441]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రతి రోజు క్లాసిఫైడ్స్ సాయంత్రం 3 గంటల వరకు మాత్రమే తీసుకొనబడును. ఆ పైన పంపిన ప్రకటనలు ప్రచురించబడవు.

సాక్షి Smart Economic Display — Advertisement Feature

చెన్నై హాస్పిటల్స్ ఇన్‌ఫర్‌మేషన్ సెంటర్

కావేరి హాస్పిటల్స్, చెన్నై

Dr. BABU ELANGOVAN, MCH, MS, MBBS
Surgical Gastroenterologist, Senior Consultant

- గ్యాస్ట్రిక్ ట్రబుల్‌తో బాధపడేవారికి, గుండెల్లో మంట, పుల్ల తేపులు, జాండీస్, హెపటైటిస్ బి, ప్యాంక్రియాస్ సమస్య, మలబద్ధకంతో బాధపడేవారికి సత్వర పరిష్కారం.
- గతంలో ఎన్ని ఆపరేషన్లు జరిగినప్పటికీ లాప్రోస్కోపిక్ ద్వారా గర్భసంచిని తీయుట, సుమారు 8 నుండి 10 కేజీలు ఫైబ్రాయిడ్స్‌ను కూడా లాప్రోస్కోపీ ద్వారా తీయుట వంటివి మా ప్రత్యేకతలు.
- ఎంత పెద్ద గాల్‌బ్లాడర్ రాళ్లను అయినా, ఎన్నిసార్లు ఉన్నా లాప్రోస్కోపిక్ ద్వారా తీయబడును.
- పైల్స్ వ్యాధితో బాధపడేవారికి ఆపరేషన్ లేకుండా ఎటువంటి నొప్పి లేకుండా "స్టాపిలర్ పైల్స్ ప్రొసీజర్" అనే అత్యాధునిక పద్ధతిలో 5 గంటలోనే పూర్తిగా నయం చేయబడును.

తినక ముందు, తిన్న తర్వాత షుగర్ పరీక్ష ఉచితం

Dr. A.WILLIAM ABRAHAM
M.S. (Ortho), FIJR
(ఎముకల వ్యాధి వైద్యనిపుణులు)

మోకాళ్ళ నొప్పులతో బాధపడుతూ వంచడం కష్టంగా ఉండే వారికి, తుంటి నొప్పులు, నడుములు (వెన్నుముక) నొప్పులు, మెడ నొప్పులు, కీళ్ళ నొప్పులు, చేతుల నొప్పులు, సయాటికా నొప్పులు, భుజముల నొప్పులతో బాధపడేవారికి, ఎక్కువ సేపు నిలబడలేక పోతున్న వారికి, ఎక్కువ దూరం నడవలేకపోతున్న వారికి, మెట్లు ఎక్కడం కష్టంగా ఉన్న వారికి, మోకాల మార్పిడి, తుంటి మార్పిడి, అన్నిరకముల ఎముకల సంబంధిత సర్జరీలకు అత్యాధునిక పరికరములతో అతి తక్కువ ఖర్చుతో చేయబడును. కావున అవసరమైన రోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోగలరు.

షుగర్ పరీక్ష (RBS), HBA1C, కాల్షియం టెస్ట్ ఉచితం

ముందుగా అపాయింట్‌మెంట్ తీసుకొనవలెను

తేది : 18-2-2023 (శనివారం) ఉ॥ 10 గం॥ల నుండి మ॥ 2 గం॥ల వరకు

24-2/395, సరస్వతి నగర్, రత్నం హైస్కూల్ ఎదురుగా, యూనియన్ బ్యాంక్ ప్రక్కన, మాగుంట లే-అవుట్, నెల్లూరు
ఫోన్: 0861-2339990, 93999 99990, 93999 99951

చెన్నై హాస్పిటల్స్ ఇన్‌ఫర్‌మేషన్ సెంటర్

ప్రశాంత్ ఫెర్టిలిటీ రీసెర్చ్ సెంటర్, చెన్నై — PFRC PRASHANTH FERTILITY RESEARCH CENTRE

గత 25 సం॥లుగా నెల్లూరు జిల్లా ప్రజలకు అత్యధిక ఫలితాలను అందించిన, సుపరిచితురాలైన

IVF / ICSI @ ₹ 90,000
20% DISCOUNT FOR ALL INVESTIGATIONS

Dr.గీతా హరిప్రియ
MD., DGO., FRCOG (London)
INFERTILITY SPECIALIST

పెళ్లై ఎక్కువ సంవత్సరములైనా పిల్లలు కలగని వారికి, ఎక్కువ సార్లు అబార్షన్లు అవుతున్న వారికి, పిల్లలు లేకుండా ఆపరేషన్ చేసుకొని తిరిగి పిల్లలు కావాలనుకునే వారికి, IUI, IVF, ICSI, డోనర్ ఎగ్ పద్ధతుల ద్వారా గర్భధారణ చేయబడును. ఫెలోపియన్ ట్యూబ్స్‌లో బ్లాకేజ్ ఉన్న వారికి, అండం విడుదలలో సమస్యలు ఉన్నవారికి, గర్భసంచిలో గడ్డలు (ఫైబ్రాయిడ్స్) ఉన్నవారికి, అధిక ఋతుస్రావంతో బాధపడేవారికి, వయస్సు పైబడిన వారిలో వచ్చే (మెనోపాజ్) వ్యాధులకు ప్రత్యేక చికిత్సలు పొందేందుకు సదావకాశం.

మా ప్రత్యేకతలు :
- మొదటి IUI ఉచితంగా చేయబడును.
- రూ.5,000/- విలువ గల స్కాన్, బ్లడ్ మరియు స్పెరమ్ టెస్టులు ఉచితంగా చేయబడును.
- గతంలో IVF చేయించుకొని ఫెయిల్ అయినవారికి స్పెషల్ టెక్నిక్ ద్వారా ట్రీట్‌మెంట్ చేయబడును.
- సులభ వాయిదా పద్ధతులలో చెల్లించవచ్చును.

V.I.P. OP 2.00 PM to 4.00 PM

ఈ అవకాశం ఈ క్యాంపులో పేరు నమోదు చేసుకున్న వారికి మాత్రమే అపాయింట్‌మెంట్లు పరిమితం

తేది 19-02-2023 (ఆదివారం) ఉ॥ 10 గం॥ల నుండి సా॥ 4-00 గం॥ల వరకు

24-2/395, సరస్వతి నగర్, రత్నం హైస్కూల్ ఎదురుగా, యూనియన్ బ్యాంక్ ప్రక్కన, మాగుంట లే-అవుట్, నెల్లూరు
ఫోన్: 0861-2339990, 93999 99990, 93999 99951

సాక్షి ఫ్యామిలీ
నెల్లూరు
గురువారం ॥ 16-2-2023

'మా అమ్మా నాన్నలు ఇకపై నన్ను టీవీలో చూస్తారు' అని సంతోష పడింది మిన్ను మణి. దేశీయంగా ఆమె ఆడిన క్రికెట్ మేచ్‌లు టీవీలో టెలికాస్ట్ కాలేదు. 'విమెన్స్ ప్రీమియర్ లీగ్' కోసం 30 లక్షలకు మిన్ను మణిని ఢిల్లీ క్యాపిటల్స్ సొంతం చేసుకున్నాక ఆమె ఆట తప్పక టెలికాస్ట్ కానుంది. రోజుకు నాలుగు బస్సులు మారి 52 కిలోమీటర్ల దూరంలోని క్రికెట్ స్టేడియంకు వెళ్లి ప్రాక్టీస్ చేసిన మణి కేరళలో ఈస్థాయికి ఎదిగిన తొలి గిరిజన మహిళా క్రికెటర్. మహిళా క్రికెట్ ఇప్పుడు విజయ పరంపరలో ఉంది. నిర్లక్ష్య వర్గాల నుంచి కూడా ఈ ఆటకు చేరొచ్చు అని చెబుతున్న మిన్ను మణిది కూడా ఒక విజయగాథ.

గిరిజన విజయం


మిన్ను మణి

'ముప్పై లక్షల రూపాయలు. నా జీవితంలో చూస్తానని అనుకోలేదు. మొదట నేనొక స్కూటీ కొనుక్కోవాలి. బస్సుల్లో తిరుగుతూ ప్రాక్టీసుకు ఇకపై వెళ్లను. ఆ తర్వాతే ఆ డబ్బుతో ఏం చేయాలో ఆలోచిస్తాను' అంది మిన్ను మణి.

ఫిబ్రవరి 13న ముంబైలో 'విమెన్స్ ప్రీమియర్ లీగ్' కోసం మహిళా క్రికెటర్ల వేలం జరుగుతున్నప్పుడు మిన్ను మణి హైదరాబాద్‌లో సౌత్ జోన్ తరఫున ఇంటర్ జోన్ టోర్నమెంట్ ఆడుతోంది. ఆ రోజున 91 బాల్స్‌కు 74 కొట్టి నాటౌట్‌గా నిలిచింది. ఆట ఒకవైపు సాగుతూ ఉన్నా మనసంతా ముంబై ఆక్షన్ మీదే ఉంది.

'పెద్ద పెద్ద మహిళా క్రికెటర్లకు కూడా వేలంలో ధర పలకకపోతుండే సరికి నిరాశ కలిగింది. నా బేస్ ప్రైస్ 10 లక్షలు పెట్టారు. ఎవరూ తీసుకోరేమో అనుకున్నాను. కానీ ఢిల్లీ, బెంగళూరు ఫ్రాంచైజీలు పోటీ పడ్డాయి. 30 లక్షలకు ఢిల్లీ కేపిటల్స్ నన్ను సొంతం చేసుకుంది. అప్పుడు నాకు కలిగిన ఫీలింగ్ మాటల్లో చెప్పలేను' అంది మిన్ను మణి.

'ఆ విషయం ఫోన్‌లో చెప్తే మా అమ్మా నాన్నలు డబ్బు గురించి కాక నా ఆట గురించి అడిగారు. టీవీలో వస్తుందా అన్నారు. వస్తుంది అని చెప్పాను' అంది సంతోషంగా.

కరూచియ

23 ఏళ్ల మిన్ను మణిది కేరళలోని వయనాడ్ జిల్లాలోని గిరిజన గూడెం. ఇది బ్రహ్మగిరి కొండల అంచున ఉంటుంది. మణిది 'కరూచియ' గిరిజన తెగ. వీళ్లు తమను తాము కొండ బ్రాహ్మణులుగా చెప్పుకుంటారు. తమ ఆచారాలు స్ట్రిక్ట్‌గా పాటిస్తారు. గురి చూసి బాణం వేయడంలో మేటిగా పేరు గడించారు. కాని ఇప్పుడు వారంతా చిన్న చిన్న పనులు చేసుకు బతుకుతున్నారు. మిన్ను మణి తండ్రి మణి రోజు కూలి. తల్లి వసంత గృహిణి. చిన్నప్పటి నుంచి మిన్ను మగపిల్లలతో కలిసి పొలాల్లో టెన్నిస్ బాల్‌తో క్రికెట్ ఆడేది. ఎలిమెంటరీ స్కూల్లో రన్నర్‌గా ప్రతిభ చూపేది. 8 వ తరగతిలో హైస్కూల్లో చేరాక ఆమె ప్రతిభను ఆ స్కూల్లో ఎల్సమ్మ బేబీ అనే పీయీటీ టీచరు గుర్తించింది. 'మిన్ను రైట్ ఆర్మ్ ఆఫ్ స్పిన్నర్. రైట్ హ్యాండ్ బ్యాట్స్‌ఉమన్. బౌలింగ్‌లో బ్యాటింగ్‌లో ఆ అమ్మాయి టాలెంట్ చూసి చాలా దూరం వెళుతుందని అనుకున్నాను' అంటుంది ఆ పీయీటీ టీచర్. ఆ పీయీటీ టీచరే పూనుకుని తిరువనంతపురంలోని కేరళ క్రికెట్ అసోసియేషన్ దగ్గరకు తీసుకువెళితే వారు పరీక్షించి ట్రయినింగ్ ఇచ్చారు. దాంతో మిన్ను మణి ముందు వయనాడ్ జిల్లా జట్టుతో అటు పిమ్మట అండర్ 16 జట్టుతో ఆ తర్వాత కేరళ రాష్ట్ర మహిళా జట్టుతో ఆడటం మొదలుపెట్టింది.


తల్లి వసంతతో మిన్ను మణి

కష్టే ఫలి

అయితే మిన్ను మణి క్రికెట్ ఆడటానికి మొదట తల్లిదండ్రులు ఒప్పుకోలేదు. 'కేరళలో అమ్మాయిలు అథ్లెట్లుగా రాణిస్తారు. నన్ను కూడా ట్రాక్ అండ్ ఫీల్డ్ అథ్లెట్‌గా చూడాలని మా అమ్మానాన్నలు అనుకున్నారు. క్రికెట్ మగవాళ్ల ఆట అని వారి అభిప్రాయం. కాని మా పీయీటీ టీచరు వారిని ఒప్పించి నన్ను క్రికెట్‌లోకి తీసుకెళ్లింది. నేను క్రికెట్ బాగా ఆడుతున్నానని తెలిశాక వారు మనస్ఫూర్తిగా ప్రోత్సహించసాగారు' అంది మిన్ను.

కానీ క్రికెట్‌లాంటి ఖరీదైన ఆటకు కావలసిన మంచి కిట్ కూడా మిన్ను దగ్గర లేదు. వాళ్ల నాన్న అప్పులు చేసి మిన్ను ఆట కొనసాగేలా చూశాడు. మిన్ను ప్రాక్టీసు చేయాలంటే వారి గూడేనికి 52 కిలోమీటర్ల దూరంలోని కృష్ణగిరి క్రికెట్ స్టేడియమే గతి. అంత దూరం వెళ్లడానికి మిన్ను తెల్లవారు జామునే లేచి ఇంటి పనుల్లో తల్లికి సాయం చేసి నాలుగు బస్సులు మారి స్టేడియంకు చేరుకునేది. తిరిగి ఇల్లు చేరే సరికి సాయంత్రం 7 అయ్యేది. 'అలిసిపోయేదాన్ని. కాని పట్టుదలగా ఆట కొనసాగించాను' అంటుంది మిన్ను.

ఆటలో విజయాలు

మిన్ను మణి కేరళ అండర్ 23లో ఆ తర్వాత భారత్ అండర్ 23 జట్టులో ప్రతిభ చూపింది. ఇండియా ఏ జట్టుకు ఎంపికై ఆడింది. విమెన్స్ ఆల్ ఇండియా ఒన్ డే టోర్నమెంట్‌లో 8 మేచ్‌లు ఆడి 246 పరుగులు చేసి 12 వికెట్లు తీసింది. దాంతో అందరి దృష్టి మిన్ను మీద పడింది. క్రికెట్ ఆడటం మొదలెట్టాక వచ్చిన కొద్ది పాటి డబ్బులో ప్రతి పైసా తన కోసం తండ్రి చేసిన అప్పులు తీర్చడానికి ఉపయోగించింది. మిగిలిన డబ్బుతో చిన్న ఇల్లు కడితే 2018 వరదల్లో ఆ ఇల్లు దెబ్బతింది. క్రికెట్ అభిమానులు ఆదుకుని రిపేర్లు చేయించారు. ఇప్పుడు 30 లక్షల సంపాదన స్థాయికి మిన్ను చేరింది. 'దీని కంటే జాతీయ జట్టులో స్థానం పొందడమే నాకు ఎక్కువ ఆనందం. అదే నా లక్ష్యం' అంటోంది మిన్ను మణి.

సైబర్ టాక్

ఆన్‌లైన్‌లో డబ్బులు పోతే ఏం చేయాలి?!

కూతురు పుట్టినరోజుకు డ్రెస్ కొనుగోలు చేసిన సౌమ్య ఫోన్ యాప్ ద్వారా పేమెంట్ చేసింది. అయితే, పేమెంట్ మోడ్‌కి వచ్చేసరికి డబ్బులు డెబిట్ అయినట్టు బ్యాంక్ నుంచి మెసేజ్ వచ్చింది కానీ, షాప్ యజమాని ఖాతాలో నగదు క్రెడిట్ కాలేదు. దీంతో ఒకటికి రెండు సార్లు పేమెంట్ చేసింది. ఫెయిల్ అయిన ట్రాన్సాక్షన్ అమౌంట్ రిటర్న్ అవుతుందిలే అని ఊరుకుంది. కానీ, అలా రిటర్న్ అయిన మెసేజ్ ఏమీ రాలేదు. ఆ అమౌంట్‌ను తిరిగి ఎలా పొందడం, లేకపోతే అంతమొత్తం ఎలా వదిలేయడం.. ఓ రెండు రోజులు ఆగి చూద్దామా.. ఇలాంటి సందేహాలతోనే సౌమ్యకు ఆ రోజు గడిచిపోయింది.

ఇటీవల స్మార్ట్‌ఫోన్ ఉన్న ప్రతి వ్యక్తికి ఆన్‌లైన్ పేమెంట్స్ గురించి తెలిసిందే. పండ్లు, కూరగాయల బండి వద్ద కూడా యాప్ ఆధారిత పేమెంట్ ఆప్షన్ కనిపిస్తుంటుంది. ఇందుకు గూగుల్ పే, ఫోన్ పే, పేటీఎమ్ వంటి వాటి ద్వారా ఆర్థిక లావాదేవీలు జరుపుతుంటాం, ఇలాంటప్పుడు సర్వర్ సరిగ్గా పనిచేయకనో లేదా మరో కారణంగానో ఆన్‌లైన్ లావాదేవీలు నిలిచిపోయినప్పుడు లేదా ఆన్‌లైన్ నగదు మోసాల జరిగినప్పుడు ఏం చేయాలో ప్రతిఒక్కరికీ అవగాహన తప్పక ఉండాలి.


ప్రతీకాత్మక చిత్రం

ఫిర్యాదులకు వేదిక

సిటిజన్ ఫైనాన్షియల్ సైబర్ ఫ్రాడ్ రిపోర్టింగ్ అండ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (CFCFRM) అనేది భారతదేశంలో పౌరులు ఆర్థిక సైబర్ మోసాలను ఫిర్యాదు చేయడానికి ఒక వేదిక. ఆర్థిక సైబర్ మోసానికి సంబంధించిన సంఘటనలను నివేదించడానికి, నిర్వహించడానికి పౌరులకు అనుకూలమైన, సురక్షితమైన మార్గాన్ని అందించడం ఈ ప్లాట్‌ఫారమ్ లక్ష్యం. మోసానికి సంబంధించిన సంబంధిత పత్రాలు, సాక్ష్యాలను దీనిలో అప్‌లోడ్ చేయచ్చు. ఇది ఆర్థిక సైబర్ మోసాన్ని ఎలా నిరోధించాలనే దానిపై సమాచారం, మార్గదర్శకత్వాన్ని అందిస్తుంది. నివేదిక ఇచ్చాక, విచారణ కోసం సంబంధిత చట్టాన్ని అమలు చేసే ఏజెన్సీకి పంపిస్తుంది. తగిన చర్య కోసం బ్యాంకింగ్ అధికారులకు పంపుతుంది. మోసగాడి ఖాతాలో బాధితుడి డబ్బు ఇంకా అందుబాటులో ఉంటే, బ్యాంకు దానిని హోల్డ్‌లో ఉంచుతుంది. తర్వాత, ఫిర్యాదుదారు అధికారికంగా కోర్టుకు హాజరు కావాలి. ఆ పై డబ్బు బాధితుడి ఖాతాకు బదిలీ చేయబడుతుంది. ఈ స్థితిని ట్రాక్ చేయడానికి ఒక యంత్రాంగాన్ని అందిస్తుంది.

CFCFRM టోల్ ఫ్రీ నెంబర్: 1930

- వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1930కి కాల్ చేయాలి (12 గంటల్లోపు)
- ప్రత్యామ్నాయంగా https://cybercrime.gov.in పోర్టల్‌కు లాగిన్ అయ్యి, ఫిర్యాదు చేయాలి.
- బ్యాంక్ అకౌంట్ నెంబర్, వాలెట్ యుపిఐ, లావాదేవీ ఐడీ, తేదీ, డెబిట్/క్రెడిట్ కార్డ్ నంబర్లు మొదలైనవి ఇవ్వాలి.
- సమీపంలోని పోలీస్ స్టేషన్‌కు వెళ్లి, రసీదు సంఖ్యను ఎఫ్ఐఆర్‌గా మార్చవచ్చు.

RBI వన్ నేషన్ వన్ అంబుడ్స్‌మన్ : టోల్ ఫ్రీ నెం. 14448

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్వారా 'వన్ నేషన్ వన్ అంబుడ్స్‌మన్ పథకం' అందుబాటులోకి వచ్చింది. మొబైల్, ఇంటర్నెట్ బ్యాంకింగ్, ఇతర ఎలక్ట్రానిక్ చెల్లింపు వ్యవస్థలకు సంబంధించిన వాటితో సహా అన్ని డిజిటల్ లావాదేవీలకు సంబంధించిన ఫిర్యాదులను పరిష్కరించడానికి వినియోగదారులకు ఒకే పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ అందించడం ఈ పథకం లక్ష్యం.

ఈ పథకం కింద, వినియోగదారుల నుండి ఫిర్యాదులను స్వీకరించడానికి, పరిష్కరించడానికి ప్రతి రాష్ట్రంలో ఆర్‌బిఐచే నియమించబడిన అంబుడ్స్‌మన్ ఉంటారు. ఫిర్యాదులను స్వీకరించడం, విషయాన్ని విచారించడం, ఫిర్యాదు సరైనదేనని తేలిన సందర్భాల్లో బాధిత వినియోగదారులకు పరిహారం అందించే అధికారం ఈ అంబుడ్స్‌మన్‌కు ఉంటుంది. అంబుడ్స్‌మన్ స్వతంత్రంగా, నిష్పక్షపాతంగా పని చేస్తారు. వారి నిర్ణయాలకు బ్యాంకింగ్ సంస్థలు కట్టుబడి ఉంటాయి.

దశల వారీగా నివేదించే ప్రక్రియ...

- సంబంధిత యుపిఐ సర్వీస్ ప్రొవైడర్ పేటీఎమ్, గూగుల్ పే, ఫోన్ పె మొదలైన వాటిపై ఫిర్యాదు.
- టోల్ ఫ్రీ నంబర్ 14448కి కాల్ చేయాలి.
- https://cms.rbi.org.in పోర్టల్‌కు లాగిన్ చేసి, ఫిర్యాదు ఇవ్వచ్చు.
- మీ ఫిర్యాదును CRPC@rbi.org కి ఇ-మెయిల్ చేయచ్చు. (బ్యాంక్ స్టేట్‌మెంట్ లావాదేవీ స్క్రీన్ షాట్‌లు / యుపిఐ, యాప్ లావాదేవీ స్క్రీన్ షాట్‌లు/ పంపిన, స్వీకరించిన ఫోన్ నంబర్లు రెండింటినీ జత చేయాలి)
- బాధితుడి డబ్బు ఇంకా అందుబాటులో ఉంటే, బ్యాంక్ దానిని హోల్డ్‌లో ఉంచుతుంది, తర్వాత ఫిర్యాదుదారు ఖాతాకు బదిలీ చేస్తుంది.

డబ్బులు ఇరుక్కుపోతే..

డబ్బులు బదిలి చేసినప్పుడు మన అకౌంట్ నుంచి డిడక్ట్ అయినా అవతలి వారికి వెళ్లకపోవడం, లేదా పేమెంట్ ఆగిపోవడం వంటివి జరిగినప్పుడు నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా యుపిఐ వివాదానికి పరిష్కారాన్ని తెలుసుకోవచ్చు.

ప్రతి కస్టమర్ PSP యాప్ (పేమెంట్ సర్వీస్ ప్రొవైడర్లు) / TPAP యాప్ (థర్డ్ పార్టీ అప్లికేషన్ ప్రొవైడర్లు)లో UPI లావాదేవీకి సంబంధించి NPCI పోర్టల్ https://www.npci.org.in/what-we-do/upi/dispute-redressal-mechanism లో ఫిర్యాదు చేయవచ్చు.

ఈ కింది కారణాల వల్ల మాత్రమే అభ్యర్థనలను ఇవ్వాలి..

(ఎ) ఖాతా నుంచి మొత్తం డెబిట్ అయ్యింది కానీ లబ్ధిదారునికి క్రెడిట్ కాలేదు (బి) ట్రాన్సాక్షన్ ఫెయిల్ అయ్యింది కానీ మొత్తం నగదు డెబిట్ అయ్యింది (సి) చేయాల్సిన ఖాతాకు కాకుండా వేరొక ఖాతాకు తప్పుగా బదిలీ అయ్యింది (డి) లావాదేవీ సమయం ముగిసింది కానీ ఖాతా నుంచి డెబిట్ అయ్యింది (ఇ) మోసపూరితమైన లావాదేవీ జరిగింది (ఎఫ్) నగదు లావాదేవీ పెండింగ్‌లో ఉండిపోయింది (జి) లావాదేవీ అసలు యాక్సెస్ అవలేదు (హెచ్) లావాదేవీ రిజక్ట్ అయ్యింది (ఐ) పరిమితిని మించి పొరపాటున లావాదేవీ జరిగింది.



ఇన్‌పుట్స్: **అనీల్ రాచమల్ల,**
డిజిటల్ వెల్‌బీయింగ్ ఎక్స్‌పర్ట్,
ఎండ్ నౌ ఫౌండేషన్

బ్యూటిప్స్

మేకప్ ప్యాచ్‌లు కనిపించకుండా...



వయసు పైబడటం వల్ల చర్మం ముడతలు పడుతుంటుంది. మెడ, గొంతు ప్రాంతంలో చర్మం ముడతలు పడడాన్ని, చారికలు రావడాన్ని గమనించవచ్చు. ఈ సమస్య నివారణకు మెడ వ్యాయామం చాలా అవసరం. ఆకాశాన్ని చూస్తున్నట్టుగా తల పైకి ఎత్తి, తిరిగి నెమ్మదిగా కిందకు దింపాలి. ఇలా నాలుగైదు సార్లు చేయాలి. ఇలా రోజులో 5–6 సార్లుచేస్తూ ఉంటే మెడ దగ్గర చర్మం బిగుతుగా మారుతుంది. అలాగే మెడ, గొంతు దగ్గర మేకప్ వేసుకోవడానికి ముందు ఇలా చేయడం వల్ల మేకప్ ప్యాచ్‌లుగా కనిపించకుండా జాగ్రత్తపడవచ్చు.

మోచేతుల నలుపు తగ్గాలంటే...



- రోజూ స్నానానికి ముందు నిమ్మరసం రాసి, పది నిమిషాలు ఉంచాలి.
- టీ స్పూన్ కొబ్బరి నూనె, అర టీ స్పూన్ నిమ్మరసం కలిపి మోచేతులు, మోకాళ్లపై రాసి వేడి టవల్‌తో తుడవాలి.
- రెండు టీ స్పూన్ల ఆలివ్ ఆయిల్, టీ స్పూన్ పంచదార కలిపి మోకాళ్లకు, మోచేతులకు రాసి, రుద్దాలి. ఇలా చేయడం వల్ల నలుపు తగ్గుతుంది.
- రెండు టీ స్పూన్ల పెరుగులో కొద్దిగా బాదం పొడి కలిపి నలుపుగా ఉన్న చోట రాసి, రుద్ది, శుభ్రపరచాలి.
- పాల మీగడలో చిటికెడు పసుపు రాసి, నలుపుగా ఉన్న చోటరాసి, రుద్ది, శుభ్రపరచాలి.
- టొమాటో రసం లేదా దానిమ్మ రసం తేనె లేదా నూనెతో కలిపి మోకాళ్లకు, మోచేతులకు రాసి, రుద్ది, శుభ్రపరుచుకుంటే నలుపు సులువుగా తగ్గుతుంది.
- నువ్వుల నూనెలో చర్మాన్ని మృదువుగా ఉంచే సుగుణాలు పుష్కలంగా ఉన్నాయి. వారానికోసారి స్నానానికి నువ్వుల నూనె ఉపయోగించడం వల్ల చర్మానికి కావల్సిన ఫ్యాటీ యాసిడ్స్ అంది, మృదువుగా అవుతుంది.

కిచెన్‌టిప్స్







- ఇడ్లీ, దోసెల కోసం బియ్యం, మినప్పప్పు నానబెట్టేటప్పుడు ముందే కడగాలి. నానిన తర్వాత గ్రైండ్ చేసేటప్పుడు కడగడం వల్ల విటమిన్లు నీటిలో పోతాయి. అంతే కాకుండా దుకాణాల్లో వాటికి పురుగుపట్టకుండా నిల్వ చేయడానికి కీటక నాశినులను గనుక వాడి ఉంటే కడగకుండా నానబెట్టినప్పుడు ఆ అవశేషాలతో కూడిన నీటినే బియ్యం, మినప్పప్పు పీల్చుకుంటాయి కాబట్టి అవన్నీ శరీరంలోకి వెళ్లే ప్రమాదం కూడా ఉంటుంది.
- కూరల్లో ఉప్పు ఎక్కువైనప్పుడు అందులో బంగాళాదుంప ముక్కలను వేయాలి. అధికంగా ఉన్న ఉప్పును పొటాటో పది నిమిషాల్లో పీల్చుకుంటుంది.
- గారెల కోసం తయారు చేసుకున్న పిండిలో నీరు ఎక్కువై నూనెలో వేయగానే అంచుల దగ్గర సన్న పలుకులుగా విడిపోతున్నట్లయితే, పిండిలో ఒక టేబుల్‌స్పూను నెయ్యి కలపాలి.
- కూరలు, పులుసులు, సూప్‌లు మరీ పలచగా ఉన్నట్లనిపిస్తే అందులో ఒక టేబుల్‌స్పూను కార్న్‌ఫ్లోర్ కలపాలి. కార్న్‌ఫ్లోర్‌ను అలాగే వేస్తే ఉండలవుతుంది. ముందుగా ఒక కప్పులో వేసి చన్నీటితో కలిపి ఆ మిశ్రమాన్ని కూరల్లో వేస్తే సమంగా కలుస్తుంది.

'స్మార్ట్' వాదనలు అంత స్మార్ట్ కాదు!

ఫెక్స్‌టింగ్!

భార్యాభర్తలు, జీవిత భాగస్వాముల మధ్య ఏదో అంశం మీద వాదోపవాదనలు, చిన్న చిన్న గొడవలు మామూలే. వాదన జరుగుతుండగా... ఆఫీసుకు వెళ్తూ తన పార్ట్‌నర్ నుంచి దూరంగా వెళ్తే గొడవ సద్దుమణగడం ఖాయం. కానీ మొబైల్ ఫోన్‌లో టెక్స్ట్ మెసేజీల రూపంలో అదే గొడవ అదే పనిగా కొనసాగితే...? ఇలా లైఫ్ పార్ట్‌నర్స్ మధ్య ఫైటింగ్ కాస్తా టెక్స్ట్ మెసేజీల రూపంలో కొనసాగడాన్ని 'ఫెక్స్‌టింగ్' అనే ధోరణిగా అభివర్ణిస్తున్నారు. మొబైల్స్ ఎన్నెన్నో కొత్త కొత్త రకాల ఫీచర్స్‌తో వస్తున్నాయి కాబట్టి వాటిని 'స్మార్ట్' ఫోన్స్ అన్నారు. కానీ 'ఫెక్స్‌టింగ్' అంత స్మార్ట్ కాదని నిపుణులు హెచ్చరిస్తున్నారు.


ప్రతీకాత్మక చిత్రం

'ఫెక్స్‌టింగ్' అంటే కేవలం జీవిత భాగస్వాముల మధ్య ఫైటింగ్ అనే కాదు... పేరెంట్స్, ఫ్రెండ్స్ మధ్య కూడా కావచ్చుకానీ... అత్యధికంగా ప్రభావం చూపేది భార్యాభర్తల మధ్యనే కావడంతో సాధారణంగా దాన్ని లైఫ్‌పార్ట్‌నర్స్‌కే ఎక్కువగా ఉపయోగిస్తున్నారు.

అత్యంత ప్రఖ్యాతమైన ఓ సెలబ్రిటీ కేస్‌స్టడీ: అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, ఆయన భార్య, అమెరికన్ ఫస్ట్ లేడీ జిల్ బైడెన్‌ల దాంపత్యం వయసు 45 ఏళ్లు పైమాటే. ఇటీవల ఆమె ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తాము వాదించుకునేందుకు టెక్స్ట్ మెసేజీలు వాడతామని చెప్పారు. అందుకు ఓ వినోదాత్మక కారణం కూడా తెలిపారు. తమ ఘర్షణ, వాదోపవాదాలు అమెరికన్ సీక్రెట్ ఏజెన్సీకి తెలియకుండా ఉండేందుకు ఈ మార్గాన్ని ఉపయోగిస్తుంటామని సరదాగా వెల్లడించారామె. అంటే అందరి గుట్టుమట్లు పసిగట్టే అత్యంత సమర్థమైన ఏజెన్సీనే బురిడీ కొట్టించడానికి ఆమె 'ఫెక్స్‌టింగ్'ను ఎంచుకున్నారన్న మాట.


జోబైడెన్, జిల్ బైడెన్

రెండు రకాల వాదనలు

ఫెక్స్‌టింగ్‌లో పార్ట్‌నర్స్ ఎదురెదురుగా ఉండరు కాబట్టి... ముఖ కవళికలూ. అందులోని ఆవేశాలూ, ఉద్వేగాలూ కనిపించవు. వాదన తాలూకు తీవ్రత అక్షరాల్లో అంతగా ప్రభావ పూర్వకంగా కనిపించదు కాబట్టి అంత హానికరం కాదనీ అనేవాళ్లు ఉంటారు. అంతేకాదు... ఆ వాదన కొనసాగడానికి ఇష్టపడనివారు... టెక్స్ట్‌కు బదులుగా క్రమంగా 'స్మైల్' లేదా షేక్‌హ్యాండ్ ఎమోజీల్లాంటివి ఉపయోగిస్తూ పోతే, ఎదుటివారి నుంచి తగినంత ప్రతిస్పందన లేకపోవడంతో క్రమంగా వాదన సన్నగిల్లిపోతుందనీ, ఎదురుబొదురు ఉన్నప్పటంత హాని జరగకపోవచ్చనీ కొందరు చెబుతుంటారు.

సరిగ్గా దీనికి పూర్తి భిన్నంగా వాదించేవారూ ఉంటారు. మాటలు తడబడవచ్చు. ఏదో మాట సరిగా వ్యక్తం కాకపోవచ్చు. కానీ సరిగ్గా వ్యక్తీకరించగలిగేవాళ్లైతే రాతలోనే ప్రభావం ఎక్కువ అని చెప్పేవాళ్లూ ఉన్నారు.

> ఎప్పుడైనా అభిప్రాయభేదాలు వచ్చినప్పుడు ఎదురుబొదురుగా ఉండి మాట్లాడుకోవడమే మంచిది. కొన్ని పదాలు, పంక్చువేషన్లు, ఎమోజీల వల్ల దురభిప్రాయాలు వచ్చే అవకాశమూ ఉంది. మాటల్లో చెప్పుకునే విషయాలను రాతలో పెట్టినప్పుడు అది మరింతగా హాని చేసే ప్రమాదం ఉంది. 'మీ అభిప్రాయంతో ఏకీభవించకపోవచ్చు. కానీ మీ అభిప్రాయానికి విలువివ్వాల్సిందే' అనే పరస్పర గౌరవ భావన, దృక్పథాల వల్లనే మంచి ఫలితాలు వస్తాయి.
>
> – డాక్టర్ సుజాత రాజమణి, మానసిక నిపుణులు



పాతగాయాలూ రేగే ప్రమాదం

దంపతుల మధ్య సంభాషణల రూపంలో ఎదురుబొదురుగా ఘర్షణలు జరుగుతున్నప్పుడు ఏదైనా మాటతూలినా గాలికి పోయే మాటల వల్ల ఆ తర్వాత ఎలాంటి ప్రభావమూ ఉండదు. కానీ 'రాత' ఎప్పటికీ నిలిచిపోయే అవకాశం ఉంది. అందువల్ల ఆ తర్వాత ఎప్పుడో చదువుకున్నప్పుడూ పాత మాటలూ, పాత వాదనల ప్రభావాలు కెలికినట్లుగా అయి, అవి ఆ తర్వాతెప్పుడో కూడా ప్రమాదం తెచ్చిపెట్టవచ్చని మరికొందరు చెబుతున్నారు.

అంతుఉండకపోవచ్చు... ఆ అంశమే ప్రమాదం తేవచ్చు...

పొద్దున్నే భార్యాభర్తల మధ్య వాదన చెలరేగింది. ఇద్దరూ తమ తమ పనులు చేసుకుంటూనే వాదనల్లో మునిగిపోయారు. ఆఫీసుకు బయల్దేరే సమయానికి ఘర్షణ పెద్దదైంది. కానీ ఆఫీసు సమయానికి ఎవరి దారిలో వాళ్లు వెళ్లిపోవడంతో ఆ 'వాదోపవాదాలు' అక్కడితో ముగుస్తాయి. కానీ 'ఫెక్స్‌టింగ్' అలా కాదు. ఆఫీసుకు వెళ్లే దారిలో బస్సులోనో, ఆటోలోనో లేదా మెట్రోరైల్ లోనో అలాగే కొనసాగవచ్చు. అంతేకాదు... ఆఫీసుకు చేరి, సీట్లలో కూర్చున్నాక కూడా అదేపనిగా కొనసాగితే ప్రమాదమే. ఆ మాటకొస్తే కీలకమైన మీటింగుల్లోనూ 'టెక్స్ట్ మెసేజు'లు కొనసాగుతూ... అసలు లక్ష్యానికి అడ్డంగా మారవచ్చు. టెక్స్ట్ వల్ల ఒనగూరే సౌలభ్యమల్లా వాదన మౌనంగా కొనసాగుతూ... అది మాటల ద్వారా బయటకు తెలియదంతే. కానీ పని ప్రదేశంలో... చేయాల్సిన పని వదిలేసి అదేపనిగా వాదులాడుకుంటూ పోతే... ఆఫీసులో పూర్తి చేయాల్సిన పనులు కొనసాగకపోగా / జరగకపోగా... అదే ఇబ్బంది తెచ్చిపెట్టే ప్రమాదమూ ఉందంటున్నారు కపుల్ కౌన్సెలింగ్ నిర్వాహకులు, మనస్తత్వ నిపుణులు. అంతేకాదు... అది పనితీరుతో పాటు, బంధాల విషయాల్లోనూ ప్రమాదం తెచ్చిపెట్టవచ్చునని హెచ్చరిస్తున్నారు.

వస్తువులో కాదు... అంతా మన విచక్షణలోనే ఉంది...

''ఏదైనా ప్రయోజనం అన్నది ఆ వస్తువును మనం ఉపయోగించే తీరులో లేదా మన విచక్షణను బట్టే ఉంటుందిగానీ... ఉపకరణంలో ఏమీ ఉండదు. ఇంగ్లిష్‌లో చెప్పాలంటే 'ఆబ్జెక్ట్'లో కాకుండా 'ఆబ్జెక్టివ్'లోనే అంతా ఉంది'' అంటూ వ్యాఖ్యానిస్తున్నారు కొందరు మనస్తత్వ నిపుణులు.